ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికాప్రకటితము—సంఖ్య. ౫౮

శ్రీరస్తు.

రసాభరణము.

ఇది

అనంతామాత్యకృతము.



(పరిషత్పత్రికనుండి పునర్ముద్రితము)

కాకినాడ:

ఆంధ్రసాహిత్యపరిషత్తువారిచేఁ బ్రకటింపఁబడినది.

కాకినాడముద్రాక్షరశాల.

1931

వెల రు ౦-౮-౦.

ఓమ్.

భూమిక.

౧

తిక్కన కొమరుఁడగు ననంతామాత్యుఁ డీరసాభరణమును రచించె నని యిందుఁ గల గద్యమునఁ గలదు. ఈ గ్రంథమునకుఁ దుదఁ గల "జానొందఁగ శకవర్షములు" అను పద్యమును బట్టి లెక్కించుచో నితఁడు రసాభరణమును క్రీ. శ. ౧౪౩౫ జనవరిలో దేవాంకిత మొనర్చినటుల నిర్ధారింపనగును. ఈవిషయమును బట్టి యీతనికాలమును నెల్లరును నిర్ణయించుకొనఁగలరు.

ఇతని తండ్రి తిక్కన భారతమును జెప్పిన కొట్టరువు తిక్కయజ్వ కాఁడు. ఈసంగతి నీతఁడు రచించిన భోజరాజీయమునఁ దనకు ముత్తాత యైన బయ్యనమంత్రిని వర్ణించిన పద్యము వలన స్పష్టపడును. ఆపద్య మిది:—

క్షితిఁ గ్రతుకర్తృతామహిమఁ జేకొని పంచమవేదమైన భా
రతముఁ దెనుంగుబాస నభిరామముగా రచియించి నట్టి యు
న్నతచరితుండు తిక్కకవినాయకుఁ డాదట మెచ్చ భవ్య భా
రతి యనఁ బేరుఁ గన్న కవిరత్నము బయ్యనమంత్రి యల్పుఁడే.

ఈ గ్రంథకర్త కౌండిన్య గోత్రుఁడు. ఇతని ముత్తాత కవిబ్రహ్మ యగు తిక్కన వలన భవ్యభారతి యనిపించుకొనియెను. ఈ బయ్యనకుఁ బినతండ్రి యగు త్రిపురాంతకుని కుమారులలో నొకఁడగు తిక్కన "ప్రశస్తసాహిత్యుఁడ"ని భోజరాజీయముననే తెలుపఁబడినది. తన యన్నదమ్ములను గూర్చి తెలుపు నీ పద్యమునఁ దన తమ్ముఁడు చిట్టనసత్కవి యని తెలిపినాఁడు గ్రంథకర్త.

భూనుత కీర్తి ముమ్మడివిభుండు మదగ్రజుఁ డేను వైష్ణవ
ధ్యానసమాహితాత్ముఁడ ననంతసమాఖ్యుఁడ నాదు తమ్ములజ్ఞానవిదూరు లక్కనయు, సత్కవి చిట్టనయున్, వివేకవి
ద్యానిధి రామచంద్రుఁడు, నుదారుఁడు లక్ష్మణ నామధేయుఁడున్.

వీనిని బట్టి చూడఁగా వీరి వంశము కవితావంశ మనఁ దగి యున్నది. ఇట్టివంశమున జనించినవాఁ డగుటనే యితఁడు పద్యరచనకుఁ బ్రథమ సోపాన

మగు నొక ఛందోగ్రంథమును, గవితకుఁ బ్రాణ మనఁ దగు రసము స్వరూపమును వెల్లడించుటకై రసాభరణమును గూడ రచించినాఁడు.

ఇతఁడు తా నాఱువేలనియోగి బ్రాహ్మణవంశమువాఁడ నని సగర్వముగా నీక్రిందివిధమునఁ జెప్పికొనినాఁడు.

“ఈ యార్వేల నొక్కొక్కఁడు, వేయిండ్లకు మొదలుగాఁగ వెలయుదు రని కాదె యాఱువేల పేరిడి, రీ యన్వయమునకు నెయ్య మెఱిఁగిన పెద్దల్”

ఇతఁడు కృష్ణాతీరమువాఁడు. తండ్రి “శ్రీకాకుళంబున కొండయుఁ డైన యంధ్రవల్లభ హరిసేవనలరుచుండు” వాఁ డని వర్ణింపఁ బడినది. రసాభరణము ధ్రువపురీశున కంకితము చేయఁబడిన దని కవి తెల్పుచున్నాఁడు. ఈధ్రువపురి ప్రస్తుతము గుంటూరుమండలమునఁ గృష్ణాతీరప్రాంతమునఁ గల ధూళిపూడి యను గ్రామమౌ నని యూహ పొడముచున్నది.

భారతకవియగు తిక్కయజ్వకు శిష్యుఁడును దిక్కనయను వాని పుత్త్రుఁడు నగు మారనయు నితనివంశ్యుఁ డేమో యని సందేహము పొడముట కవకాశము గన్పట్టుచున్నది. తిక్కయజ్వచే భవ్యభారతి యను బిరుదము నందిన బయ్యనమంత్రికిఁ బినతండ్రియగు త్రిపురాంతకుని యారుగురు కొమరులలోఁ జివరవాఁడు ప్రశస్తసాహిత్యుఁడు తిక్కన కలఁడు వానికి సమకాలికుఁడే తిక్కయజ్వ. ఆతిక్కనకుమారుఁడు విద్యాభ్యాసము చేయువాఁడై కవితాసామ్రాజ్యపట్టభద్రుఁడైన తిక్కనను శుశ్రూషఁ జేసినాఁడన నూహకు లోపముండదు. కాని, యిందలి యథార్థమును బెద్దలు నిర్ణయింతురుగాత మని యీప్రస్తుతముగాని విచారణ నింతతో వదలుచున్నాను.

ఇప్పటికిఁ గవిని గూర్చి మనకుఁ దెలిసిన చరిత్రాంశములు:—ఇతఁడు కౌండిన్యగోత్రుఁడగు నియోగి; కృష్ణాతీరవాసి; విద్వత్కవివంశమువాఁడు; భోజరాజీయ మను ప్రబంధమును, ఛందోదర్పణ మను లక్షణగ్రంథమును, రసాభరణ మను కావ్యలక్షణగ్రంథమును జెప్పినాఁడు; క్రీ. శ. ౧౪౩౫ ప్రాంతమున నున్నవాఁడు.

౨

తెనుఁగు భాషను గావ్యము లక్షణము లాదిగాఁ గల వానిని విచారించు సాహిత్యశాస్త్రము లతిస్వల్పముగా నున్నవి. ఇప్పటికి వెల్లడి యైన వానిలో రసాభరణమే ప్రాచీన మనఁదగి యున్నది. ఈ కవి తన భోజరాజీయ

మునఁ "గావ్యంయశసేఽర్థకృతే వ్యవహారవిదేశివేతరక్షతయే సద్యఃపరనిర్వృతయే కాంతాసమ్మితతయోపదేశయుజే" యను మమ్మటాచార్యుఁడు నుడివిన కావ్యప్రయోజనమునే,

"సకల విద్యలయందుఁ జర్వింపఁగవిత యుత్కృష్టమంద్రది నిత్యకీర్తి కొఱకు, నర్థాప్తికొఱకు, నా వ్యవహారలక్షణ మెఱింగెడుకొఱకు, ననేకవిధములగు నమంగళముల హరియించుకొఱకు, నుచిత నిత్యసౌఖ్య సంసిద్ధికొఱకు, నొనరఁగాంతాసమ్మితోపదేశస్ఫూర్తిఁ బ్రీతిమై హితమాచరించుకొఱకు, నయ్యెఁగాన......"

అని నుడివినాఁడు. సాహిత్య శాస్త్రగ్రంథములను బరిశీలింపఁ గావ్యమున కాత్మ రసమని మొదట నొడివినవాఁడు క్రీ.శ. 13 శ॥ ప్రాంతమున భారతభూమి నలంకరించిన సాహిత్యదర్పణకారుఁడైన విశ్వనాథకవిరాజే. వారి మతమున కనువుగ రసాభరణమును దెనుఁగున వ్రాసిన యనంతామాత్యుఁడు విశ్వనాథుని దర్పణమును మమ్మటుని కావ్యప్రకాశమును గూడ మేలవించి యెందే విషయము ప్రశస్తమైనదో దాని నెల్ల గ్రహించినాఁడనవచ్చును.

ఇఁటియ కాదు. ఇంకొక యూహము పొడమ వచ్చును. ఇతఁడు కేవలము రసమును గూర్చియే యీ గ్రంథమును వ్రాయుట వలనను, దక్కిన గుణ, దోష, ధ్వన్యలంకారాదులను వివరింపక పోవుటచేతను దృశ్యకావ్య ప్రశంసయే మనమునందిడికొనినాఁడేమో యనవచ్చును. రసము నాట్యమునకు ముఖ్యముగా సంబంధించినది గాని శ్రవ్యకావ్యములకు ముఖ్యము కాదని పలువుర పూర్వాలంకారికుల మత మనునది యే యీ కక్షకిని వచ్చినదేమో. కావ్యకౌతుకమునఁ 'బ్రయోగత్వ మనాపన్నే కావ్యే నాస్వాద సంభవః' అని యున్నదని యభినవగుప్తుఁడు చెప్పి "కావ్యం తావ న్ముఖ్యతో దశరూపాత్మకమేవ... నాట్యే ఏవ రసాః నలోకే। కావ్యం చ నాట్యమేవ।" యని తన యభిప్రాయమును నుడివి "నానాభావాభి వ్యంజితాన్ వాగఙ్గసత్త్వోపేతాన్ స్థాయిభావా నాస్వాదయన్తి సుమనసః ప్రేక్షకాః హర్షాదీంశ్చాధిగచ్ఛన్తి, తస్మాన్నాట్యరసా ఇత్యభివ్యాఖ్యాస్యామః" యను భరతాచార్యుని వాక్యమును బ్రమాణీకరించెను. ఈభరతవాక్యమే యనంతామాత్యునకుఁ బ్రమాణమై యీ గ్రంథమును రచించుటకుఁ బురికొల్పిన దేమో. ఈ యూహ కాదనుట కొక సందేహము కలుగవచ్చును:—ఇతఁడు నాట్యరసములు నెనిమిదింటినే తెలుపక

శాంతమును గూడ దెలిపినాఁడు గదా యని. ఈ విషయమున నాట్యాచా
ర్యుఁడు పూర్వుల మతమును స్వమతానుకూలమనియే "ఏవం నవరసా దృష్టా
నాట్యజ్ఞైర్లక్షణాన్వితాః" అని చెప్పెను గావున శాంతముతో నాట్యరసములు
తొమ్మిదియని యనంతుని మతమునై యుండుననఁ విప్రతిపత్తి యేమియుఁ గన్పిం
పదు. ఇతఁడు భరతమును మనమున నిడికొని స్వగ్రంథమును వ్రాసెనా యను
ప్రశ్న ముత్పన్నమగుట కేయవకాశము లేదు; కాని, రసాధిదేవతలను జెప్పెను
నపుడు బ్రహ్మ యద్భుతరసమున కధిదైవ మని 'అద్భుతో బ్రహ్మదైవతః' అను
భరతు వాక్యమునే గ్రహించెను గాని "అద్భుతో విస్మయస్థాయిభావో గంధ
ర్వదైవతః" అను దర్పణకారాది వాక్యములను గ్రహింపమిచే నితఁడు భర
తాచార్యు ననుసరించె ననవచ్చును. ఈ యూహను త్రోసిపుచ్చు యుక్తి తెనుఁ
గున రూపకములు లేమియే యనవచ్చును. కాని, యిచట మా మనవి యొ
కటి కలదు. సంస్కృతము నందు వలెఁ దెనుఁగున లక్ష్యములనుగాఁ జూపు
టకు దశరూపకములు, నుపరూపకములును బ్రస్తుత మలభ్యము లనుట నిజమే.
ఐనను యక్షగానాదులను బరికించినచో రూపకోపరూపకము లొక కొన్ని
మన తెనుంగు బాసను గూడఁ గల వని నిర్ధారింపనగును. ఆదృశ్యములను
బండితులైన కవులు వ్రాసిరా యనఁ గూడదు. నారికేళపాకమున నజచరి
త్రమును వ్రాసి రాజాస్థానములఁ బండితులతో వ్యాకరణాది శాస్త్రముల
శాస్త్రార్థము లొనర్చి పెక్కు జయములఁ గొన్న మతుకుమల్లి నృసింహవిద్వ
త్కవి సుమారు వందయేండ్లలోఁగా నివసించినవాఁడు శ్రీకృష్ణజన్మ లను
నొక నాటకము నతిమృదుశైలిని రచించినాఁడు. కావున రూపకముల తోర
ణుల కనువగు మార్గమున రసస్వరూపము నితఁడు దెలిపి యుండవచ్చును.

ఇఁక నొక్క యూహ. అనాది నుండియు నాట్యశాస్త్రము వేఱుగాను,
శ్రవ్యకావ్యములకు సంబంధించి యలంకారశాస్త్ర మని వాడఁబడు సాహిత్య
శాస్త్రము వేఱుగాను దర్పణకారుని వఱకుఁ బరిగణింపఁబడినయవి. రూపక
ములకుఁ బ్రధాన మైనది రస మనియు, శ్రవ్యములకుఁ బ్రధాన మైనది ధ్వని
యనియుఁ బలువురు చెప్పిరి. ఆధ్వనియందు భేద మగు నసంలక్ష్యక్రమ మను
దానియందు రసాదులు చెప్పఁబడినవి. అందుచేతనే కావ్యప్రకాశము
ధ్వన్యాలోకము మున్నగు గ్రంథములయందు రూపక ప్రకరణమే లేదు. రూప
కములను దెలుపుటకు దశరూపకాది గ్రంథములును, నాయికాది భేదములను

దెలుపుటకు రసమంజరి ప్రభృతిగ్రంథములును వెలువడినవి. దర్పణకారుఁడు రసాత్మకమగు వాక్యము కావ్య మని తెలిపి రూపకములను గూర్చిన విషయమును గూడఁ దన గ్రంథమున వ్రాసినాఁడు. నాఁటి నుండియుఁ గూడ గంగానందాదులు రసమును గూర్చియే ప్రత్యేక గ్రంథములను వ్రాసినారు. మఱియు శారదాతనయాదులు భావప్రకాశాదులను కేవల రసవిషయ బోధకములను నిర్మించిరి. కనుక మన సాహిత్యశాస్త్రమున నాట్యమును గూర్చియు, నాయికాదులను గూర్చియు శ్రవ్యకావ్యములను గూర్చియు, రసభావాదులను గూర్చియుఁ బ్రత్యేక గ్రంథములు పెక్కులు వెలువడినవి. ఈ సమస్తవిషయ సంగ్రహమును గలవి యు దర్పణ, ప్రతాపరుద్రయశోభూషణాదులు, బయలు వెడలినవి. అట్టులనే తెనుఁగునఁగూడఁ గేవల రసమును గూర్చి యీ రసాభరణము వెలువడి యుండనగు.

ఈ పై విషయ మప్రస్తుత మని పలువురకుఁ దోఁపవచ్చును, ఒక దృష్టిని నిది ప్రస్తుతమే యని నా మనవి. ఇట్టి గ్రంథము లనేకములు తెనుఁగున నొకప్పు డుండి కాలవశమున మన కప్రాప్తములై మరల నన్వేషణమున లభ్యములు కావచ్చు ననియు నీదృష్టితో వెదకుట యత్యవసర మనియు సహృదయులకుఁ దెలుపుటకే యింత వ్రాసితిమి.

3

ఈ గ్రంథము స్వతంత్ర మైనదో లేక యేసంస్కృతగ్రంథమునకైనఁ బరివర్తనమో తెలియదు. మాతృక కన్పించువఱకు స్వతంత్రగ్రంథమే యిది యని యనుకొనవలెను.

దీనికి 'రసాలంకార'మను నొక పర్యాయనామము కూడఁ గలదని ప్రథమాశ్వాసాంతగద్యమునఁ దెలియఁ గలదు. ఆయాయి వ్యాఖ్యలందుఁ జేర్కొనఁబడు రసాలంకార మను సంస్కృతగ్రంథమున కిది తెనుఁగుసేఁత యేమో యని భ్రమను గొలుపుచున్నది. ఉదాహరణముగా నీవిషయమును దెలుపుచున్నాను. హారవిలాసము శ్రీనాథుని స్వతంత్రగ్రంథమని గదా లోక మనుకొనుచున్నది. హేమచంద్రకృత కావ్యానుశాసన వ్యాఖ్యానమున 'సుజనదుర్జనస్వరూపం యథాహారవిలాసే' అని కన్పించుచున్నది. ఆవ్యాఖ్యానోదాహృత మగు హారవిలాసము మృగ్యమగుటచే నిపుడు మన మేమనుటకు నవకాశము లేదు. కనుక స్పష్టనిదర్శనము కన్పించువఱకు నీ రసాభరణమును స్వతంత్ర గ్రంథమే యనవలయును.

౪

రసాభరణమునఁ బ్రథమాశ్వాసమున స్థాయిభావములకు లక్ష్యలక్షణములను, విభావానుభావ సాత్త్వికభావలక్షణములను శృంగారాది నవరసములకు నుదాహరణముల నొసంగి కవి రసము సామాజికానుభావ్య మని నిర్ధారించెను.

రెండవ యాశ్వాసమున నాలంబనోద్దీపన విభావములకు లక్షణమును దెలిపి, భావహావాదులగు శృంగార చేష్ట లుద్దీపనాంతర్గతము లని లక్ష్య లక్షణములతో వాని నొడివి, యుద్దీపనాలంకృతులను, నుద్దీపన స్థలంబులఁ జేర్చెనని యనుభావమును దెలిపి, యష్ట విధ సాత్త్విక భావములకు, ముప్పది మూఁడు సంచారిభావములకు సోదాహరణముగా లక్షణములను జెప్పెను. ఇందు సంచార్యాది భావలక్షణముల నొండు రెండు చోటుల మతభేదము కన్పించును గాని యది పాటింపఁ దగినది కాదు. ఈ ప్రకరణమున నేర్చుకొనఁదగిన విషయ మొకటి కలదు. సంస్కృతమున నాలంకారికులు పలువురు తెలుపని శృంగార, భక్తి, వాత్సల్యములకు నైకకంఠ్యమును గవి సాధించినాఁడు:—

"రతి దా నాయకనాయికాదిపరతన్ రంజిల్లు శృంగారమై
క్షితిలో దేవగురుద్విజాదిపరతం జెన్నొందు సద్భక్తియై
సుతమిత్రాశ్రిత సోదరాది పరతన్ సొంపారు వాత్సల్యమై"

తృతీయాశ్వాసమున సంభోగ విప్రలంభ శృంగారములను జూపి యాలంకారికులు సంస్కృతమున సాధారణముగాఁ జెప్పనని, నాట్యవేదమున మాత్రమే తెలుపఁబడిన, పంచవిధ మగు వాగ్విలసన, నైపథ్యాంగక్రియా, సంకీర్ణమిశ్ర, శృంగారమును గూడ విస్పష్టముగాఁ గవి దెలిపినాఁడు; పిదప భావోదయాదులను రససాంకర్యములను దెలిపెను. నాలవ యాశ్వాసమున నాయికానాయకులఁ గూర్చి దిఙ్మాత్రముగా వ్రాసినాఁడు.

౫

స్థాలీపులాకన్యాయమునఁ బాఠ భేదముల నొకింతఁ జూపుదును. రసాభరణము రెండవపుటలో నుత్సాహలక్షణముఁ దెలుపునపుడు "లోకోత్తర కృత్యంబులు గైకొని యవి యెడపకుండ"నను పాఠము నాదరించి "యవి యెడఁపకుండ"ననుపాఠమును సూచించినారు ప్రకాశకులు. రెండుపాఠములకు సామాన్య తాత్పర్యమున భేద మంతగాఁ బొడకట్టక పోయినను సూక్ష్మముగ

సాలోచించినచో భేదము విస్తారముగా నున్న దని 'కార్యారంభేషు సంరంభః స్థేయా నుత్సాహ ఉచ్యతే" మొదలుగాఁ గల వాక్యములను జూచినపుడు తోఁపక పోదు. మఱియు మూఁడవ పుటలో విస్మయ లక్షణమునఁ 'చేతోవిస్మృతి విస్మయ..." అను పాఠమునే ప్రకాశకు లేల యంగీకరించిరో తెలియదు. "విస్మయశ్చిత్త విస్తారః పూర్వాదృష్ట విలోకనాత్" మొదలగు నాలంకారిక వాక్యములను జూచినచో "విస్తృతి"యనుపాఠమే సరియగు నర్థబోధమునకుఁ దోఁడగు ననియు 'విస్మృతి' యనర్థబోధక మనియుఁ దెలియక పోదు. నాలవపుటలో, "నీసమూహంబు రసముల కెల్ల నిల్లు" అనియే యుండ నగును గాని యాదృతమైన పాఠ మనర్థబోధక మని తెలియనగు. పదునొకండవపుటలోఁ జకితలక్షణమును జెప్పు పద్యమునఁ "జూపులు చలింపఁగాఁ గడు" ననుపాఠమునే సహృదయులు గ్రహింపనగు. పందొమ్మిదవ పుటలో వ్యాధికుదాహరణమైన పద్యమునఁ "దరుణి హరి బాళి" యను పాఠమే సొగసైనది. బాళి యనఁగాఁ గాంక్ష. ఇరువదిరెండవ పుటలో మొదటిపద్యమునఁ "దగు నాతని కీకపట ప్రయోగముల్" అనుదాన వ్యంజిత మగు నర్థమే యాదృతపాఠము నర్థము కంటె బాగుగనున్నదని సహృదయులు తెలియకపోరు.

ఈ గ్రంథప్రకాశకులు తా మొసఁగిన పాఠములు చెన్నపురి దొరతనమువారి లిఖితపుస్తక భాండాగార ప్రతినుండి గ్రహింపఁబడిన వని తెలుపుచున్నారు. అట్టి పాఠములను గ్రహించుట యవసరమే కాని యపపాఠములను బద్యమున నచ్చొత్తించి సరియగు పాఠములను గ్రింద గుర్తించుటకై వదలుట న్యాయముగా లేదని నా తలంపు. బీభత్సరసోదాహరణ పద్యమునఁ బ్రకాశకు లాదరించిన పాఠమున కెట్లర్థము చెప్పవలయునో నాకు బోధపడుట లేదు. క్రింద వారుదాహరించిన పాఠభేదము నంగీకరించిన నేరైనఁ బద్యమర్థము కాలే దనఁగలరా యని నాకు సందేహము. బహుపాఠముల నిచ్చుట యవసరమే, కాని గ్రంథమున నాదరణీయ పాఠము నచ్చొత్తించుటయు నవసరమే యని నా విన్నపము.

ఇంక నొక్కమాట- ఇందును లేఖకప్రమాదములు నచ్చుతప్పులును సంభవించియున్నవి. చూ. "బాదవినసీలవేణియునుటున్నమచందురు నాదరించు నవ్వదనము" ఇత్యాదులు.

రసాభరణమునఁ గైతను గూర్చి విస్తారము చెప్పఁ దగిన దేదియు లేదు. పద్యములు శ్రుతిమాత్రతో నర్థబోధకములగు శబ్దముల కూర్పును గలిగి ప్రసాదగుణ విలసితములై యలరారుచున్నవి. ఇట్టి గ్రంథముల ప్రయోజన మనల్పముగా నిప్పుడు మనభాషకుఁ గలదు. దీనిని బైకిఁ దెచ్చినందులకుఁ బ్రకాశకులు సర్వవిధముల గేయులు. మఱియు నిట్టి గ్రంథములను లోకమునకు నాంధ్రసాహిత్యపరిషదులు ప్రసాదింతు రని నమ్ముచున్నాను. ఇచ్చటికే భూమిక మితినిమీఱినది. ఇతో నధిక మనపేక్షణీయము. సెలవు.

కాకినాడ,
౨౩—౨—౧౯౩౧.

విద్వాన్ కోపల్లె శివకామేశ్వరరావు,
F. A R.U. & P O L.

రసాభరణము.

ఈ గ్రంథము పరిషత్తునకుఁ జాలకాలముక్రిందటనే కాకినాడసమీపమునం దున్న కుయ్యేరుగ్రామనివాసులు బ్ర॥ హరిసోమయాజుల సుబ్బరావుగారు పంపినది. క్రోధన సం॥ ఆషాఢ బ ౧ శుక్రవారమున శృంగారకవి వెంకయ్యగారు వ్రాసినది. పరిషత్పుస్తకభాండాగారములో సంఖ్య 1781 గలదిగా నున్నది. తాళపత్త్రప్రతి. దీనిని, చెన్నపురిలో దొరతనమువారి పుస్తకభాండాగారములోని రెండుప్రతులతో సరిచూపించితిమి. ఆరెంటిలో నొకటి కాగితపుప్రతి. రెండవది తాళపత్త్రప్రతి. అందు నిందునుగూడ కృత్యాదిని బద్యములు లేవు. కవి యట్లే ప్రారంభించెనా యనంజాలము. కొన్ని సందేహములును లేఖకప్రమాదములును నెందును దీఱలేదు. ఒకవిధముగా నీప్రతిని లోకములో విడిచినారము. ఎవ్వరియొద్దనైనఁ బూర్ణగ్రంథ మున్నవారు తప్పులు సవరణలుఁ దెలిపినచో ద్వితీయముద్రణ మింతకంటెఁ బరిశుద్ధముగాఁ జేయింపఁదలఁచుచున్నారము. సంపూర్ణప్రతి నిర్దుష్టమైనది ముందు దొరకునను నూహతో నిపుడు స్వల్పప్రతులే ముద్రించినారము.

ఈపుస్తకమునకు భూమిక వ్రాసియిచ్చి మాకు సాయపడిన విద్వాన్ కోష్టల్లె శివకామేశ్వరరావుగారియెడల మేమెంతయుఁ గృతజ్ఞులము.

ఆం. సా. ప.

విషయసూచిక.

— ప్రథమాశ్వాసము —

— ద్వితీయాశ్వాసము —

—తృతీయాశ్వాసము—

— చతుర్థాశ్వాసము —

శ్రీరస్తు.

రసాభరణము.

ప్రథమాశ్వాసము. *

శ్లో. శృంగారహాస్యకరుణా రౌద్రవీరభయానకాః
బీభత్సాద్భుతశాంతాఖ్యా రసాః పూర్వైరుదాహృతాః.

సీ. చారుశృంగారరసస్థాయి రతి యగు హాస్యరసస్థాయి హాస మరయఁ
గరుణరసస్థాయి పరఁగ శోకంబు రౌద్రస్థాయి క్రోధమై తనరుచుండు
వీరరసస్థాయి వెలయు నుత్సాహంబు తలఁప భయానకస్థాయి భయము
ప్రకట జుగుప్స బీభత్సరసస్థాయి విపులాద్భుతస్థాయి విస్మయంబు
విమలశాంతరసస్థాయి శమ మనఁగ, నిట్లు నవరసములకు నూహింపఁగలిగి
యుచితస్థాయిభావంబు లతిశయిల్లుఁ, బ్రసవఫలరాసులకుఁ బాదపంబులట్లు.

క. రత్యాది నవకమునకుం, బ్రత్యేకము లక్షణములు పన్నుగ నార్య
స్తుత్యములై హృద్యము లగు,నత్యుత్తమలక్షణముఁ బ్రియంబునఁ దేర్తున్†

క. తరుణులుఁ బురుషులు నితరే, తరసంభోగేచ్ఛ లెలమి దలకొనఁగాఁ ద
త్పరమతిఁ దివురుట శృంగా, రరసజ్ఞులమతమునందు రతి యన నెగడున్.

— రతికి నుదాహరణము —

ఉ. మారుఁడు రూపవంతుఁడు, హిమద్యుతి చల్లనివాఁడు, రమ్యసం
చారవినోదశీలుఁడు వసంతుఁడు, వెండియు సద్గుణాఢ్యు లు
న్నారు మహీశు లెవ్వరును నాహృదయంబున కింపు గారు నా
కోరిక సర్వసేవ్యుఁ డగు గోకులనాయకుఁడే తలోదరీ.

క. క్రూరత లేని వికారా, కారాద్యము లెచటనైనఁ‡ గలిగినవేళన్
బోరనఁ దోఁచు మనో, హారవికాసంబు పేరు హాసం బయ్యెన్.

— హాసమున కుదాహరణము —

ఉ. శౌరి రఘుప్రభుండు రవిజాత పయోనిధి యంచు గోపికల్
తోరపుఁదీఁగెతోఁకలును దోఃపదయానముఁ బూని వానరా
కారమెలర్పఁ దాఁటుచును గంతులువేయుచుఁ బాఱుతెంచి త
త్తీరనగంబునన్§ శిలలు దెచ్చి గుభుల్లున వేతు రార్చుచున్.

---

*కృత్యాదిపద్యములు లభింపలేదు. †దేల్తున్ ‡లెచటనైనన్ §తీరసంబులున్ (ఇందలి పాఠభేదములు చెన్నపురి దొరతనమువారి లిఖితపుస్తకభాండాగారప్రతినుండి గ్రహింపఁబడినవి.)

క. విధివశమునఁ దనప్రజకగు, నిధనాదులు వినినఁ జనును నెవ్వనమున స
త్యధిక మగునెగులు పొడమిన, నధీరమతిఁ బొగుల శోక మనఁ గతశోకా!

— శోకమున కుదాహరణము —

ఉ. అన్న! సభాస్థలంబున దురాత్మకులై తలపట్టి యీడ్చి రం
దున్న ప్రభుల్ గనుంగొనఁగ నొల్వఁ దొలంగిరి చీర కూరులు
న్నన్ను నుపేక్ష చేసిరి యనాథఁ జుమీ కరుణింపు కృష్ణ నీ
వన్న వధూటిమాట విని యక్షయ మంటివి నెత్తమాడుచున్.

క. ఏపున నితరులద్రోహా, లాపాదులు తనమహీనులక్ సోఁకినచో
నేపుసషుని మదిఁ బొడలుఁ బ్ర, కోపజ్వలన మది నెగడఁ గ్రోధ మనఁ గన్.

— క్రోధమున కుదాహరణము —

ఉ. తిట్టులు పెక్కు సైఁచితి మతి న్మనుజాధముఁ జేలకొల్వనో
యిట్టులు ధర్మరాజుసభ నెగ్గులు వల్కిన చైత్యకోటి ము
ప్పెట్టులఁ దూలఁదోలు మఱిభీష్మసితదర్శన మీసదర్శనం
బెట్టులు సేయునో యిచట నిండఱుఁ జూతురుగాక చైద్యునిన్.

క. లోకోత్తరకృత్యంబులు, పైకొని యవి *యెడపకుండఁ గావించుదృఢా
స్తోకప్రయత్న మది సుగు, ణాకర యుత్సాహ మనఁగ నభినుతి నొందున్.

— ఉత్సాహమున కుదాహరణము —

ఉ. బాణునిఁ గాతునంచుఁ బటుబాహుబలంబున సడ్డగించి యా
స్థాణుఁడు దానునుం బ్రమథసంఘముఁ బన్నినఁ బన్నినీ రణ
క్షోణిఁ బరాక్రమస్ఫురణ సూపెద శత్రుని యేపు మాపెదన్
శోణితపట్టణంబు వెసఁ జొచ్చెదఁ ద్రుంచెద దైత్యుహస్తముల్.

క. ఘోరము లగునత్యుగ్రా, కారాదులవలన మనసు కళవళపడఁగా
సైరింపరాక తూలుట, యూరయ భయ మనఁగ నెగడు నభయవిధాయీ.

— భయమున కుదాహరణము —

ఉ. మించుగఁ బాంచజన్య మెలమిం గరపద్మయుగంబునందుఁ గీ
లించి నిజాధరోష్ఠమున లెస్సగఁ గూర్చి మురారి లీలఁ బూ
రించిన గుండియ ల్వగిలి వ్రెక్కొను భీతి నశేషదైత్యులుం
జంచలచిత్తులై నలుదెసం జెడి పాఱిరి తద్ఘనధ్వనిన్.

*యెడపకుండ.

క. మేదోమాంసాసృక్క, ల్యాదివివిధదుష్టదర్శనాదులవలనం
బ్రాదుర్భవించుహేయం, బేది యది జుగుప్స యనఁగ నెన్నికకెక్కున్.

— జుగుప్స కుదాహరణము —

ఉ. చిక్కిరి నేఁడు రక్కసులు నీ బలభద్రునిముష్టిఘట్టనం
బుక్కిటిమద్యముల్ రుధిరపూరము నొక్కటిగా బుగుల్కొనం
గ్రక్కుచు నీరథారఁ బెగ్గి కండలు గుండెలుఁ గీకసంబులుం
దక్కక చిక్కు వీడువడి దిగ్గున రాలెఁ బూతిగంధముల్.

క. క్షితిఁ గారణంబుకంటెను, వ్యతిరిక్తం బైనయట్టి యభినవకార్య
స్థితిదర్శనజాతోర్వి, స్మృతి* విస్మయ మనఁగ నుల్లసిల్లు ముకుందా.

— విస్మయమున కుదాహరణము —

చ. కొంతుకఁడ వైవనీకు నిదె కొన్సనుచున్ సెలవింగరాంగుళం
బిడి భువనప్రపంచము లనేకము లంగిటఁ గాంచె నందులోఁ
గొంతుకున కున్న వె... తనకోమలరూపము నొప్పఁ గాంచి య
ప్పడంతి యశోద నివ్వెఱఁగుపాటు వహించె మనోగతంబునన్.

క. ఎరవగు† సంసారంబు, స్థిరముగఁ గని నిర్వికారచేతనుఁ డగు న
ప్పురుషుని సుఖదుఃఖాద్య, స్మరణము లోకంబునందు శమ మైచెల్లున్.

— శమమున కుదాహరణము —

చ. కటకట! రాజ్య మంత్యనరకం బటె దేవపదంబు లన్నియుం
గుటిలనిశాటభర్జనలకు న్సదనం బటె యింక సౌఖ్య మే
మిటఁ గల దంచు సర్వమును మిథ్యగఁ జూచు బుధాళి లోనిసం
కటములు బాహ్యదుర్దశలుఁ గ్రాఁగు గదాధరరక్షణంబునన్.

క. స్థాయిత్వం బీభావని, కాయంబున కేమిట విఘాతము లేకు
న్చ్ఛేయ మగు వెండి యేమిటఁ, బాయక తలకొను రసానుభవ మని రేనిన్.

వ. స్థాయిభావములు సజాతీయ విజాతీయంబులం జెడక దృఢవిభావ సదమ
లానుభావ సాత్త్వికభావసంచారికభావముల రసములై వర్తించు నందు సజా
తీయ విజాతీయభావము లెట్టి వనిన.

క. అరయ సజాతీయములై, జరగు నిజస్థాయిభావజనితాంతరముల్
సారది విజాతీయములై, జరగుఁ బరస్థాయిభావజనితాంతరముల్.

---

*విస్మృతి †ఇరవగు

వ. మఱి విభావం బెట్టి దనిన,

క. తను నాలంబన ముద్దీపన మనఁగా ద్వివిధమ్మె విభావము మఱి యం
దున నాలంబన మన్నది, యనుపమసమవాయికారణము రసముఁ గుఱిన్.

వ. మఱియు నిమిత్తకారణం బగు నుద్దీపనవిభావం బెట్టి దనినఁ.

క. ఇల నుద్దీపన మొకటియు, నలి నాలంబనగుణం బనంగాఁ దచ్చే
ష్టలు నా తదలంకృతి యన, నలరుఁదటస్థములునాఁ గనఁగునలు దెలుఁగుల్.

క. తొలఁగదు కార్యము మొదలం, గలసియుఁ జేయు సమవాయికారణమది తాఁ
గలయక కార్యమొనర్చును, నలిఁ దొలఁగు నిమిత్తకారణం బనునది తాన్.

క. అనుభావంబు కటాక్షం, బును భుజవిక్షేపణంబు మొదలయి కార్య
త్వనిరూఢి నుల్లసిల్లును, విను స్తంభాదు లష్టవిధసాత్త్వికముల్.

క. తగు సంచారము లనఁగా, మొగి నిర్వేదాదిభావములు ముప్పదిమూఁ
డగు రసికులమతమున నవి, జగమున సహకారు లగుచు సన్నుతి కెక్కున్.

గీ. కారణముఁ గార్యమును సహకారిచయము, నైవిభావాదు లిట్లు దగి నతిశయిల్లు
నీసమూహంబు రసములం దెట్లియట్ల*, నడచుఁ దత్తద్రసానుగుణంబుగాఁగ.

ఉ. ఆదట వర్ధమానవిభవాతిశయంబున వాసనల్ ర
త్యాదులు వీచులట్లుదయమందుచు సడఁగుం బెరభావశక్తి ని
ర్వేదము భోగభోగరుచివృద్ధిరసం బది నాట్యసంగతిన్
మోదమెలర్ప సభ్యులమనోగతులం†దగు కార్యమై చనున్.

క. రసములవలనరసంబులు, పొసఁగఁగనుదయించు ననియుఁ బూర్వోక్తమునన్
వసుమతి నొకరసమున కొక, రసము విరస మనియుఁ జనుపురాకృతకృతులన్

సీ. శృంగారమునఁ బుట్టెఁ జెచ్చెర హాస్యంబు గలుగు రౌద్రంబునఁ గరుణ మఱియు‡
వీరంబువలన భావింప నద్భుతమగుఁ బటుభయానకము బీభత్సఁ బొడముఁ
బరఁగు శృంగారబీభత్స లొండొంటికి హాస్యంబుఁ గృపయు నన్యోన్యరిపులు
రౌద్రాద్భుతములు పరస్పరద్వేషులు మిథ్యాహితులు వీరభయానకములు
త్రివిధలక్షణములఁ గ్రీ దీపించు నన్నియు, రూపమునఁ దలిర్ప రూపరసము
వాక్ప్రవృత్తిదోఁప వాగ్రసంబగుఁ గ్రియ, లందుఁ గానఁబడుఁ గ్రియారసంబు.

సీ. శృంగారముత్పలాంచితము విష్ణుఁడు రాజు1 తెలుపు హాస్యము గణాధిపుఁడు భర్త2
కరుణ కపాయంబు కాలుఁ డేలిక రౌద్ర మవ్యక్తరాగంబు హరుఁడు వరుఁడు

---

*కెల్లనిట్లు †మనోగతులం ‡రౌద్రమునఁ బ్రఖ్యాతకరుణ గ్రీలక్షణములు 1. భర్త
2. ఱేఁడు.

వీరంబు గౌరంబు విభుఁడు వజ్రి భయానకము ధూమ్రరుచి మహాకాళుఁడీశుఁ డసితంబు బీభత్స మధిపతి నంది యద్భుతము పీతము దయితుండు బ్రహ్మ వర్ణముల నెల్ల మీఱి యస్వామిపరత, వెలయుని ర్వేదధృతి భావములనుశాంత మిల్లు రసవర్ణముల రసాధీశ్వరులను, గోరి యొఱుఁగుట రసికత గోపకృష్ణ.

క. ఎసఁగం దొమ్మిది విలస, ద్రసములు తత్తదధిదేవతాసహితముగా రసశాస్త్రకోవిదులమా, నసములకు చూహరింతు నవపద్యములన్.

శృంగారరసము—

ఉ. శ్రీకుచకుంభకుంకుమరుచి స్ఫుటశోణితముల వైజయంతికా స్తోకమరీచులుం గనకశోభితవస్త్రములు న్నిజోజ్జ్వల శ్రీకి నవీనవిస్ఫురణఁ జేయఁగ గోపవధూసమేతుఁడై గోకులవీథుల న్మెఱయు గోపకుమారుఁ డుదారలీలతోన్.

హాస్యరసము—

ఉ. నిక్కి జగాపుటస్థతటినిం దనతొండము సాఁచి పేర్చి యూ చక్కని గౌరి సూపె నిలఁ జల్లినఁ బెన్నముఖంబులై చనన్ గ్రక్కున శూలిహస్తదశకంబున నాఁపినభంగి* సూచి మై గ్రక్కదలంగ నవ్వుచును గంతులువేసె గజాస్యుఁ డుబ్బుచున్†.

కరుణరసము—

చ. హరి నొకనాఁడునుం గొలువరా బహుబాధలఁ జెంద నున్నవారై తిరి సరులార దిక్కు-గలదే భవదుత్కటశోకబాష్పముల్ పొర్లిఁ భూరి నేఱులై మిగులఁ బొంగి సముద్రసమంబులయ్యెఁ బె ద్దరముగ నంచు నారకులఁ బల్కెఁ గృతాంతుఁడు గద్గదంబునన్.

రౌద్రరసము—

చ. కుపితకపర్దిదుగ్ధమతఁ గూలుఁ బురత్రయ మొందెఁ గాక యీ త్రిపురనిశాటకోపమునఁ దీఱుజగత్త్రితయంబు నొండె నా విపులపరాక్రమం బొకని వీక్షణ నేర్చునె నాఁగ భూరథం బపుడు త్రినేత్రుఁ డెక్కె నిశితాస్త్రసువర్ణశరాసనాఢ్యుఁడై.

వీరరసము—

ఉ. స్రుక్కక చక్కనై నిలువు శూరుఁడవైనను మార్కొనంగ నీ కొక్కఁడఁ బోయెదంచుఁ గడు నేపున వృత్రుని బెట్టు దాఁకె ను

---

*నాఁగినభంగి †డుబ్బున్.

క్రొంక్రొన వజ్రధారల నహీనమయూఖము లంతరిక్షముల్
దిక్కులు బిక్కటిల్లఁ నదితిప్రియపుత్త్రుఁ డుదగ్రలీలతోన్.

భయానకరసము—

ఉ. ఆలమునందు ఘోరదనుజావళిఁ గూల్చి నిజాస్యరేఖనా
భీలత దోఁప వాలు జళిపించుచు హుంకృతు లుల్లసిల్లఁగా
శూలికిఁ దత్పరాక్రమముఁ జూపెడువేడుక నేగునమ్మహా
కాళి విజృంభణంబుఁ గనఁ గాలునికైనను భీతిపుట్టదే.

బీభత్సరసము—

చ. దురమున నందికేశ్వరుఁడు దుర్గముఁడ్రై నుఱుకంగ రాక్షసో
త్కరవరగాత్రముల్ వెదికి కాళ్లను జేతులు నుత్తమాంగముల్
బరులును వీఁపులుం బిఱుఁదుఁ బ్రక్కలు నూపర స్రగ్గి రొంటె* మైఁ
బురపుర త్రెంగుచుం† గదురు భగ్గున నామట నున్నవారికిన్.

అద్భుతరసము—

చ. చెలువుగఁ బచ్చిమంటఁ దగఁ జేసిన కుండను దేహమందులో
జల మనలంబు నాయసలసంఘము మీఁదట నోలివాయు వి
‡ట్టలముగ నొక్క బట్టబయటం బవిలంబుగ నిల్పి పెక్కురూ
పుల సృజియించె బ్రహ్మ తలపోయఁగఁ జిత్రచరిత్రుఁ డెయ్యెడన్.

శాంతరసము—

ఉ. మ్రొక్కిన వెక్కిరించినను మోదిన గంధము దెచ్చి పూసినం
ద్రొక్కిన నెత్తుకొన్నఁ గృపతోఁ గుడిపించినఁ బత్తువెట్టిన
న్నిక్కను స్రుక్కు లేక తరుణీజనులందును స్రాఁకులందుఁ దా
నొక్కవిధంబ కా మెలఁగుచుండు మహాత్ములఁ జెప్ప నొప్పగున్.

క. నవరసములయందును గా, రవమున శృంగారవీరరౌద్రాద్భుతముల్
భువి లోకోత్తరనాయకు, నవిరళమున నాశ్రయించు నది యెట్లనినన్.

సీ. రసము నాయకసమాశ్రయమునఁ బ్రాపింపఁ దగునటుచేష్టల నైనఁ దక్క
థాకర్ణనంబున నైన సామాజికప్రకరానుభావ్యమై పరఁగుచుండుఁ
బరగతంబయ్యు సద్భావనచే రసోదయవిశేషము విరుద్ధంబు గాదు
మఱియుమాలత్యాదిమహిళాప్రసంగంబువినుచుసభ్యులుర్వి నిజవనితలందుఁ

---

*రొంటిమై †బొంగుచున్ ‡ట్టఁటముగ నొక్క బయటం బవిలంబు నిల్పియు వానిపెక్కురూ-
ఫభ్యాల.

తలఁపు నిలుప* రసాశ్రయత్వంబు గలుగు†
ననుకరణమాత్రమై యుండు నాశ్రయంబు
గాదు, భావకత్వాదులు గలిగెనేని
వాఁడు సామాజికులయట్టివాఁడ యగును.

క. ప్రకటనటుఁ డరయ సామా, జికసముఁ డగునేని వానిచే ననుభావా
నిక మెన్నఁదగు ననిన వా, నికి నిది యభ్యాసజనితనిపుణత యయ్యెన్.

ఉ. నాసిక నోష్ఠకోణము మిటివంకల లే కొకవంకఁ జెప్పిరే
వేసరితోనఁ బల్వురకు నిచ్చ యొనర్చుటఁ జెప్పిరేని త
ద్భాసురలీల మ్లేచ్ఛమృగపక్షిగతంబుగఁ జెప్పిరే రసా
భాసముగా నెఱుంగుదురు భావకు లిత్రివిధప్రయోగమున్.

వ. అందును.

క. అరయ సంజ్ఞాప్రకరణా, మీఁదిఁ దనర్చి వెలయు నట రత్యాది
స్థాయిప్రకరణమును శృం, గారప్రకరణము నాయకప్రకరణమున్.

క. నవరసనాథ శ్రీనిధి, నవఖండమహీతలంబునకు నొడయఁ డొగిన్
నవనలినాసనజనకుఁడు; నవనిధిసదృశుండు సజ్జనవ్రజమునకున్.

గద్యము.

ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్విభవ తిక్కనామాత్యసంభవ సుకవిజన
విధేయ అనంతనామధేయ ప్రణీతంబైన రసాలంకారంబునందు‡
నవరసస్థాయిభావంబులును సజాతీయవిజాతీయంబులును
విభావానుభావసాత్త్వికభావసంచారికాభావంబులును
రసజన్మరసవిరోధాదులును సంజ్ఞాప్రకర
ణంబు నన్నది ప్రథమాశ్వాసము.

---

*నిలుపు †గలదు ‡"సాధారణ మని వాడుకలోను గ్రంథాదిని గలదు.

శ్రీరస్తు.

రసాభరణము.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీయుతుఁడుప భక్తిలోకము, నాయుతుఁ డాఘనవిశేషణాల నాకల్ప
స్థాయిగ రక్షించిన కరు, ణాయుతుఁడగు ఘనపురీశుఁ డధిపతి మాకున్.

క. మును సాధారణరూపం, బునఁ బ్రకృతమస్థాయిభావముగఁ గ్రమగతిఁ జె
ప్పిన రతికని సాధారణ, వినుతవిశేషంబు లిచట వివరింపనగున్.

మ. రతి దానాయకనాయికాదిపరతన్ రంజిల్లు శృంగారమై
క్షితిలో దేవగురుద్విజాతిపరతం జెన్నొందు సద్భక్తియై
సుతమిత్రాశ్రితసోదరాదిపరతన్ సొంపారు వాత్సల్యమై
మిఱి చెప్పంగలదే రసస్థితిక శీర్షం జూడఁగా నెయ్యెడన్.

వ. ఇట్టి శృంగారభక్తివాత్సల్యంబుల కుదాహరణము—

శా. ప్రేమం జూచిరి ప్రాణనాథుఁ డనుచున్ బింబాధరీరత్నముల్
స్వామిత్వప్రణిపత్తి మైఁ గొలిచి రోజం బౌరలోకంబు చే
తోమోదంబునఁ బుత్రభావనఁ గనుం దోషేం సంతన్ ఘన
శ్రీమీఱు న్వసుదేవదేవకు లొగిన్ సేవించి రావెన్నునిన్.

వ. మఱి తత్సజాతీయ విజాతీయంబు లెట్టి వనిన.

క. మొదల సజాతీయం బను, నది విభునకు నాయికాంతరాలోకనమై
పొదలు విజాతీయం బను, నది క్రోధాఖ్యంబు రెంపు సహితము రతికిన్.

ఉదాహరణము—

ఉ. ఎన్నఁడు చూచె నన్ను నతఁ డింపుదలిర్పఁగ నాఁటనుండియు
న్నన్నన వెత్తిగాఁడు, పరమానవతీసతిపొంతఁ బోఁడు, ప్ర
చ్ఛన్నవిరోధి మజ్జనని చాయలువాఱఁగ నేమి పల్కిన
న్నిన్నక పోవుఁగాని తరుణీ మదిఁ గ్రోధము లేదు శౌరికిన్.

వ. మఱి విభావాదు లెట్టివనిన.

సీ. పరఁగ శృంగారవిభావంబులందు నాలంబనోద్దీపనలక్షణములు
నాలంబనంబు నాయకనాయికాకృతి రససమవాయికారణము దాన
ఘటకల్పనకు మృత్తికయుఁబోలె వెండి యుద్దీపనమ్మునునాల్గుతెఱఁగులందు
గురుతరాలంబనగుణము దా రూపయౌవనముఖ్యమై చేష్ట లనుపమాన

యౌవనోత్థభావహావాద్యు లయ్యలం, కృతుల నూపురాది వితతభూష
ణాం దటస్థములు పికాదులు దండచ, క్రములగతి నిమిత్తకారణములు.

వ. అం దాలంబన కుదాహరణము—

చ. మెఱుఁగులపుంజ మీతరుణిమేను సుధాకరకాంతిచేఁ గయీ
తెఱవశరీర మీయబలదేహము క్రొవ్విరితావిక్రోవి నా
నొఱపగు పద్మినీమణి యుజ్జ్వలవాసవరత్నరాజమై
మెఱసినగోపకృష్ణుఁడు సుమీ పొసఁగన్ హృదయేశ్వరుండుగాన్.

వ. మఱి యుద్దీపనభావకంబులందు నాలంబనగుణంబున కుదాహరణము—

చ. ఉపరికృశత్వముం బిఱుఁదునున్నతి*యుం జనుదోయిక్కియుం
బొదలిన నీలవేణియును బున్నమచందురుని నాదరించు స
ద్వదనముఁ గన్నుదోయిగరువంబును రుక్మిణి కింతయొప్పనే
మదనునితల్లి దా ననుట మానిని యౌవనమందె† తెల్పెడిన్.

వ. ఉద్దీపనంబునందు శృంగారచేష్ట లన్నవి భావ, హావ, హేలా, మాధుర్య, ధైర్య, లీలా, విలాస, విచ్ఛిత్తి, విభ్రమ, కిలికించిత, భావసూచక, కుట్టమిత, బిబ్బోక, లలిత, కుతూహల, చకిత, విహృత, హాసంబు లనం బదునెనిమిది యయ్యెం దత్స్వరూపోదాహరణంబు లెట్టి వనిన.

క. మానితమైనరసాభి, జ్ఞానమునకు యోగ్యమగుట‡ ననుభావంబై
తాన నొకించుక గానఁగ, నైనవికాసంబుపేరు హావం బయ్యెన్.

భావహావములకు రెంటికి నుదాహరణము—

ఉ. ఆలతి చేసి వల్లకి నఖాగ్రమునన్ శ్రుతిఁగూడ మీటుచున్
బాలకి నిర్విశంకగతిఁ బాడెడుఁ బాల్యమునందు నీకళల్
మే లనవచ్చు నవ్వనిత మిండతయయ్యును బాడుచుండె సి
గ్గేల తనూలతం బులక లించుక యేల వహించెఁ గేశవా.

క. భావంబున సువ్యక్తం, బై విక్రియ దోఁప హేలయగు నాభరణా
భావమునందును నంచిత+, భావము మాధుర్య మనఁగఁ బ్రస్తుతికెక్కున్

హేల కుదాహరణము—

చ. ఇతరు లెఱుంగకుండఁ గమలేక్షణ నీహృదయంబులోన దాఁ
చితి మురవైరి నించుకయుఁ జెప్పవు చెప్పకయున్నమాను సి

* బిఱుఁదియున్నతి. † యౌవనమందుఁ ‡ యోగ్యమనుట. ¶ బైనకప. + నవంచిల.

యతులతనూలతం బులక లంతట నిండఁగఁ బర్వ నీమనో
గతమున నున్నగోప్యము ప్రకాశముగా నిదె చాటిచెప్పెడిన్.

మాధుర్యంబున కుదాహరణము—

క. గెలిచిరి ముజ్జగములు నీ, లలనలు కృష్ణస్వభావలావణ్యాత నో
చెలిమఱియున్నగె సేయుట, పొలుపుగఁదద్భూషణములు *భూషించుఁజుమీ.

క. శీలమువదలమి† ధైర్యం, బాలోకింపంగఁ బ్రియుని యట్లం బ్రియయుం
బోలఁగ నాగతిచేష్టలు, చాలఁగ నొనరించె నేనిఁ జను లీలయనన్.

క. కులసతులు మాట దప్పుటఁ, దలవంపుల నెల్లచో గదాధరుని గుణం
బులు నన్నెలయింపెడినో, చెలియా నేనింక నేమిసేయుదుఁ జెపుమా.

లీల కుదాహరణము—

క. హరి యెం దరిగిన నరుగుచు, హరియెయ్యెడనున్న నుండుహరిచేయుపనుల్
బరువడిఁ దానుం జేయును, హరికి సతివ తోషణీయ యైనది చెలియా.

క. ప్రియశుభదర్శన మగుట, క్రియచేసు విలాసమగు ధరిత్రిని విచ్ఛి
త్తియనంగాఁ బొల్పగు నా, రయసర్వాభరణములకు రమ్యంబైనన్.

విలాసమున కుదాహరణము—

ఉ. భామ ముకుందుఁ జూచె విలసద్భ్రూలీలలు మేళవింపఁగాఁ
బ్రేమరసోదయస్ఫురణపెల్లున నొక్కట సాత్త్వికంబు లు
ద్దామత నంకురించె విదితంబుగ నిట్టివిలాససంపదం
గాముని శిల్పచాతురి జగంబున సన్నుతికెక్కె నెంతయున్.

క. పలుదొడవులు నాకేటికిఁ, బలుదొడవులు కృష్ణరచితభావజచిహ్నం
బు లను తెఱంగునఁ గోమలి, పొలుపారెడుఁగం టెకొం చెపుందొడవులతోన్.

క. కడుఁబయమునఁ దొడవులు వి
డ్వడఁ దొడుగుట విభ్రమంబు భయమును బ్రియమున్
వెడగినుకయు మొదలుగఁ జొ
ప్పడునే గిలికించితంబు పతిఁ గవయునెడన్.

విభ్రమమున కుదాహణము—

క. తరుణి తను శౌరి రమ్మని, కరుణించుటఁ బ్రియసఖీముఖంబున విని ని
ర్భరసంభ్రమమునఁ దొడిగెం, గరములనందియలుఁగాళ్లఁగరవలయములున్

* ననుభూషణములు. † వదలిన.

కిలికించితమున కుదాహరణము—

క. వనజముఖికమరె బృందా,వనమున నేకతమ వల్లవప్రభుఁడు ప్రియం
బునఁ గౌఁగువట్టఁ* గంపిత, తనువునబొమముడియుగద్గదస్వరమునొగిన్.

క. పతి దడవఁగ నుదయంబగు, సుతనూరుహసమితి భావసూచకమయ్యెన్
రతిసమ్మర్దమున నపరి,మితసౌఖ్యము కలిమి కుట్టమిత మనఁ బరఁగెన్.

భావసూచకమున కుదాహరణము—

క. శౌరికథాశ్రవణసుధా,సారంబున నలరియుచు వ్రజశ్రీ యొప్పెన్
శారీరవంచనంబున, వారింపఁగనేర దపయువంబులఁ బులకల్.

కుట్టమితమున కుదాహరణము—

క. కసమసతో హరి గవయుటఁ, గుసుమశరాంకములు సఖికి గొండించిన సి
గ్గెసఁగఁగ నమ్రానన నై, వసుధాతల మిందువదన వ్రాయుచు నుండెన్.

క. వరునిప్రసంగమున ననా,దర మది బిబ్బోక మనఁగ ధారుణి నెగడున్
భరితసుకుమారగాత్రాం,తరవిన్యాసంబు సేయు దా లలిత మగున్.

బిబ్బోకమున కుదాహరణము—

ఉ. ఆతతసంపదాఢ్యుఁ డగునంతియకాదు వదాన్యుఁడౌ జగ
జ్జాతసముల్లసద్భరణశాలిభుజాపరిఘుండు నౌ కళా
స్ఫీతుఁడు నౌ మురారి యని చెప్పఁగనేల ప్రియోక్తు లల్పమా
దూతిక చాలుఁ జాలు† మరుతూపులు దాఁకినఁ దాఁకనీ తుదిన్.

లలితమున కుదాహరణము—

మ. మొలనూ లున్నవరత్ననూపురములున్ మ్రోయం బదన్యాసకే
లలు చేపిచినఁ గంకణక్వణనజాలం బొప్పు నుద్యన్మృదూ
క్తు ల్గానర్పన్ దరహాసచంద్రికలు నిర్చున్ గోపకృష్ణాంతికో
జ్జ్వలదాభీరవధూలలామలవిభాస్వద్రూఢి యిం తొప్పునే.

క. ఆపోవక ప్రియుఁ జూచెడి, చాపలము కుతూహలంబు శశిముఖి భీతిం
‡జూపులు పచరింపఁగడుం, జూపట్టుట చకిత మనఁగ సొంపు సెలంగెన్.

కుతూహలమున కుదాహరణము—

క. హరి గరుడారూఢుండై, యరుదేరఁగఁ జూచుటకు రయంబున సతు లె
క్కిరి హర్మ్యములు విమాన,స్ఫురితసురాంగనలతోడఁ బురణించుగతిన్.

---

*గొంగుముట్ట. †చాలుఁగోలు. ‡జూపులు చలింపఁగాఁగడుఁ.

చకితమున కుచాహారణము—

చ. ఎఱుఁగకయుండి యొంటిఁ జెలి యేమియుఁ జెప్పక యొంటి బిట్టు డ
గ్గఱిన దలంకి చూచు సతికన్నుల విభ్రమ భ్రూవిలాసముల్
దనరము మనోజవిభ్రమవిధంబును నింపొసగించు నొకరిచా
మునిమనుజు నవ్విలాస మొకనుంటిని గనుంగొనఁ గోరు వేఁడుకన్.

క. మును ప్రాణేశ్వరుఁ గూడుట, మనుమనఁగ సిగ్గునడి చెప్పకుండుట విహృతం
బనఁ జను నెలనాయంబున, ననుదగు మనుగస్యతంబు సొంపుగ బయ్యెన్.

విహృతమున కుదాహరణము—

క. గిరిశౌటమునఁ గలనఁటసో, హరినఖసంస్కృతము లనిన నని నోల పయో
ధరతటము చూపిరొతుము, దరిసి లజ్జించి నిలిచె బాలిక చెపుచున్.

హాసమున కుదాహరణము—

క. అసమృతవసంతనగుణమున, హసించు నెంతయు మధున మగుపున్నాగం బ్రి
యసియంతంతయుఁ బొదలుం, గుసుమశరునిజయమునకు నంకుదు నిశ్చయమున్.

క. అగు సీపము నెనిమిదియును, మొగి నుద్దీపనవిభావములఁబో విదితం
బగు నాలంబనచేష్టలు, అని చెప్పెలంబనమ్మసత్కవిరా.

మఱియు నుద్దీపనాలంకృతి :—

సీ. మత్తలసత్తులు మణినూపురారావములకిశోరంబులై మొత్తుఁ జూడ
నగుమొయకరోచు లగిబాహిక గుచ్ఛనేని నెదుట్టని చెలిమిసేయ
నత్తచేలాంచలప్రభలు సూక్ష్మనిహారలతలతోఁ గలసి మేలంబులాడ
బవిరల తపనకులు ప్రేంకాణస్వేలతాటంకనుచులకు సాటికెక్కఁ
దాడఁగి భూషణాలకాపులతోఁ బసుపు, కిర నిజనుజొంచిరథనశృంగారమమరఁ
బారకాంతలు కౌస్తుభాభరణలలిత, మకరకిరీటకుండలుఁ గంసమర్దనుఁ జూడ,

ఉద్దీపనస్థలంబు లెట్టి వనిన—

చ. పికములుఁ గీరశారికలు భృంగతతుల్ మృదువాయువుల్ లతా
హాకనినదంబుఁ జంద్రునుదయంబు వనంబును దీర్ఘికల్ హిమో
దకము సుగంధవస్తువులుఁ దప్పులము *లతాగేహముల్ ఋతు
ప్రకరము దూతికోక్తియు విపంచియు నాది యగుం దటస్థముల్.

* లతాగేహమంబురుట్పకరము,

అందు ఋతువులు —

సీ. నిసికంటె మేలు మానిసి గానరాదు మాచునఁ గృష్ణపాలికిఁ జనఁగఁగలరు
చలి విచ్చునంచాఁక సైరించు [illegible] గిటఁ [illegible] పుండఁగలరు
పువ్వుల నెపమున మన్వంపుఁదోఁటలఁ బంబమారఁబు హరిఁగూడి మెలఁగఁగలరు
విర్వాలి ఘనమంద వెన్నునితోఁ [illegible] ప్పరంబులఁ [illegible] గలరు
చదలనూకిమిన గోవిందుఁ బొదలఁగలరు, జలవిహారంబు వక్రితోఁ జలుపఁగలరు
నాఁటి ఋతువులయందు సౌఖ్యా[illegible]నములు, గోపికాభాగ్య[illegible].

క. ఘనతరముగ [illegible] చిన [illegible] సేసన్నలు నాఁ
గనుసన్నలు మొనసెనని, యనుభావము [illegible] భాగ [illegible].

ఉ. సన్నపు *నవ్వు చాల శశిచంద్రిక నవ్వఁ [illegible]
తిన్ననిక్రొ[illegible] గొన నెయ్యపు [illegible] చే
సన్నలు మావిశె జిగురు [illegible] జేయు [illegible]
కన్నియ వెన్నుని [illegible] జామిా వలరాజు నోముచిక్.

క. ఊహింపఁగ ననుభావో, దాహరణం [illegible]; యింకఁ దగ సాత్త్వికసం
దోహము లక్షణముంగను ను, దాహరణముఁ జేసి తెలుపఁ దగు నెట్టనినన్.

వ. అపగతంబగు సుఖదుఃఖభావనం జేసి భావింపంబడు సంతఃకరణత్వంబు సత్త్వంబు, తత్సాధనంబులై సాత్త్వికంబు లనంగా స్తంభస్వేద రోమాంచ [illegible] వైస్వర్య [illegible] మిటి యన్ని, య [illegible]:—

క. తలకొనిన రాగశీతా, ద్యలతిమునఁ జేష్టతప్పఁ [illegible] శిలాదా
రులఁ జేసినయ [illegible], గలిగె స్తంభాఖ్యసాత్త్వికం బై నెగడున్.

స్తంభమున కుదాహరణము-

క. [illegible] కదం, [illegible] యగునెడఁ జూచి వెఱవడి యివె శ్రీ
[illegible] తన బాణంబుల, [illegible] గదలకున్నది కంటే.

క. రూఢిగ సుఖదుఃఖాదుల, గాఢోద్భ్రియమూర్ఛనంబు గదిరిన నది దాఁ
[illegible] లచేతను, గూఢతఁ బ్రళయ మను సత్త్వగుణమై పరఁగున్.

ప్రళయమున కుదాహరణము—

క. శ్రీనిధి [illegible], యోనిధిలో మునుఁగఁబోలు నుల్ల మబలకున్
వీనులఁ గన్నుల [illegible], గాన దసం జెలుల [illegible] నెగవన్యోక్.

* నవ్వుచాలు శశి.

క. ఖ్యాతసుఖామలవలనఁ బ్రజాతం బగురోమవితతి సరభసముగఁ బ్ర
ద్యోతించిన నది విద్యాన్వితులు రోమాంచ మని గణింతురు* ప్రీతిన్.
క. శ్రమరతిఘర్మాదులచే, విమలశరీరములయందు విస్ఫుట మగున
చ్చెమటకు నభిధానము స్వేదముగాఁ బల్కుదురు సన్మదమున నభిజ్ఞుల్.
రోమాంచస్వేదంబుల కుదాహరణము—
క. మనసున హరి నాలింగన, మొనరింపఁగఁ బోలుఁ బులక లొదవె నతివకుం
జనసీక యతివఁ గైకొని, పెనఁగుటఁ గాఁబోలు ఘర్మబిందువు లెసఁగెన్.
క. మదరోషవిషాదాదుల, నుదయించినపాండురత్వ మొగిఁ బ్రస్ఫుట మై
వదనమునఁ దేటపడునే, నది వైవర్ణ్యంబు పేర నలవడి యుండున్.
క. మోదమున నేని రోషభ, యాదుల నేనియును గంప మధికంబగుఁ దా
నేదేహిదేహమున నది, మేదిని వేపథు వనంగ† మెఱయుచునుండున్.
వైవర్ణ్యవేపథులు రెంటికి నుదాహరణము—
క. శ్యామసముచితమేఘు, శ్యాముని దలఁపంగ నేమిచంద మొకో నె
మ్మోము గడు వెల్లనయ్యెను, గాముఁడు జంకింపకున్నెఁ గంపము గదిరెన్.
క. సంతోషరోషదుఃఖా, క్రాంతస్వాంతులకుఁ బొడము కన్నులనీళ్ల్
చింతింప నస్రులని వర్ణింతురు భావవిదు లగుమనీషులు కృతులన్.
క. ఆనందాదులవలనం, గానంగా నైనయట్టి గద్గదభాషి
త్వామానత స్వైస్వర్యాఖ్యానంబున నుల్లసిల్లు నాగమసరణిన్.
అస్రువైస్వర్యంబులు రెంటికి నుదాహరణము—
క. ఏం దరిగితి కృష్ణుఁడ నా, డెందము గరు‡పాడిచి తన్ను డీకొనునస్రుల్
డిందించుకొనుచుఁ బలుకఁగఁ, గందర్పుఁడె తెలియు దానిగద్గదభాషల్.
క. ప్రణుతము లగుసాత్వికల, క్షణముల నిటుచెప్పి యింక సంచారికల
క్షణములు ముప్పదిమూఁడును, గణుతించి సలక్షణములుగా నొనరింతున్.
వ. అవి యెయ్యవి యనిన నిర్వేద గ్లానిశంకా సూయా మద శ్రమాలస్య దైన్య
చింతా మోహ స్మృతి ధృతి వ్రీడా చపలతా హర్షావేగ జడతా గర్వ విషా
దౌత్సుక్య నిద్రాపస్మార సుప్తి ప్రబోధామర్షావహిత్థోగ్రతా మతి వ్యాధ్యు
న్మాద చరమ త్రాసవితర్కంబులు ముప్పదిమూఁడును సంచారికాభావములు.

---

* స్ఫీతులుఁరోమాంచమనిరచింతురు. † మేదినినైఁగంపమనఁగ.

‡ డెందము గురుపాడిచి తన్నెదుర్కొనునస్రుల్-

క. శోకాసూయాత్త్రపవి, వేకాదుల నన్యరుచులు విడుచుట నిర్వే
దాకృతి దానఁ గలుగు బా,ష్పావకులతాదైన్యచింత లాదిగఁ దలఁతోఁ.

నిర్వేదమున కుదాహరణము—

ఉ. చందనచర్చ లేల విలసద్ఘనసారలవంబు లేలొకో
యెందును లేనిచల్లఁదన మీక్షణరోచులఁ గెల్చువాని నా
నంద మెలర్ప సర్వభువనంబులునుం గుణసౌరభంబు పెం
పొందఁగఁ జేయువానిఁ గమలోదరుఁ దోకొని రావె నెచ్చెలీ.

క. గ్లాని యనఁగ రతికారణ,మైన సొలపు పేరు వొడి యాత్మారిష్టం
బైనపనిఁ దలఁచి యది యె,ల్లానో యని తలఁకుచుండునది శంక యగుఁ.

గ్లాని కుదాహరణము—

క. లోకత్రయము వహించిన, యాకృష్ణుని మోచితిం గుచాగ్రంబున నా
కీకముఖ సాహసంబున, నా కీయలయికకుఁ గారణము మఱి గలదే.

క. ఒరు లెఱుఁగకుండ సంతతం, కరణంబును శౌరితోడఁ గడచేసితి నేఁ
బరిచయము నిబిడపులకో,త్కరము బయలువఱుపునో కదా సనుఁబుజరుఁ.

క. ఇతరోత్కర్షసహింపమి, సతతంబు నసూయ మోదసమ్మోదములం
గృతమదిరాపానాదుల, నతిశయముగ నుద్భవించు నదె మదమయ్యెఁ.

అసూయ కుదాహరణము—

క. సదమల రూపగుణంబున, నది దా నాకంటె నెక్కుడా చూడఁగ నే
మిదపంబునన్నోకో వెన్నుఁడు, వదలక చేపట్టె జాంబవంతుసకూఁతుఁ.

మదమున కుదాహరణము—

క. పలుమఱుఁ బ్రస్ఖలితోక్తులు,పలుకుచు నెలుఁగెత్తి నగుచుఁ బటురక్తిమఁగ
న్నులు దేలఁగ సోలెడిఁ దొ,య్యలి హరిపరిరంభచింతనామృతమదమే.

క. ఉపదిసురతాదిఖేదం, బపరిమితస్వేదకారి యది శ్రమ మగు న
చ్చపుసోమరి యై కర్త,వ్యపుఁబనులకు నైనఁ జొరమి యాలస్య మగుఁ.

శ్రమమున కుదాహరణము—

క. మరుజనకుఁడు నీయింటికి, నరుదేరఁగ నేల చెలఁగి యట్టును నిట్టుం
దిరిగెదు ఘర్మాంబుకణో,త్కరమున మైపూఁత గరఁగి దస్సితి చెలియా.

ఆలస్యమున కుదాహరణము—

క. వరగృహభార మటుండెను, శరీరపోషణము చేయఁజాలదు కంటే
తరుణీమణి హరిగొద్దను, మఱి బలిమిని జేయుతత్సమాగమలీలన్.

క. చేవ చెడి తనవిరోధిం, దా వేఁడుట దైన్య మండ్రు తనకు నభీష్టం
బేవంక వచ్చునో యని, యావేదనఁ బొరలుచుండు టది చింతయగున్.

దైన్యమున కుదాహరణము—

క. మత్పతిఁ గృష్ణుని బిలువఁగ, నుత్పలనయన చని తడసె నోమస్మహి నే
డుత్పలబంధునితీక్ష్ణస,ముత్పతనము మాన్పుమయ్య మ్రొక్కెద నీకున్.

చింత కుదాహరణము—

క. గురుజనములు చేరినఁ జె,చ్చెరఁ జూడదు పలుక దెంత చీరిన సఖ్యాం
తరయుతుఁ డగుపురుషోత్తము,కరుణవడయు పనికి నతివగళి యూహించున్

క. భీతిని దుఃఖావేశత, నాతత మగు చింతనముల నగుమూర్ఛకుఁ జే
తైతనరు మోహ మనునది, భూతివిషయమైన యెఱుకపో స్మృతి యనఁగాన్.

మోహమున కుదాహరణము—

క. ప్రకటమనోభవాతపనిరంతరదీర్ఘదివంబు లెట్టకే
లకుఁ గడతేర్చి దూతిఁ దగులాగునఁ బిల్వఁగఁబంచి యొక్కగో
పిక యభిరామవేషమునఁ బ్రీతి నలంకృతిచేసి కృష్ణుఁ డిం
చుకవడి రాకయున్న యెడ సోమకరావళి దాఁకి మూర్ఛిలున్.

స్మృతి కుదాహరణము—

క. ఉరమునఁ బాయకయున్నది, సిరి దా ము న్నేమి తపము చేసెనో జలజో
దరుమే నించుక సోఁకినఁ, బరితోషము మేను నిండి పాయదు నాకున్.

క. ధృతియగు సంజ్ఞానాభీ,ప్సితసిద్ధుల నితరవాంఛ శిథిల మగుట, స
న్నుతుల మనోరాగాదుల, మతి సంకోచనము కలిమి మఱి వ్రీడయగున్.

ధృతి కుదాహరణము—

క. నీవల్లభుఁ డరయఁగ ల,క్ష్మీవల్లభుఁ డమ్మ మేలు మేలు లతాంగీ
నీవు కృతకృత్యురాలవు, వో వీక్షించెద వసారముగ జగ మెల్లన్.

వ్రీడ కుదాహరణము—

క. వాడలవాడల వనితలు, వేడుకపడి చూడవచ్చి విలసితపింఛా
చూడునిఁ గృష్ణుని జూడఁగఁ,దోడనె నయనములు గప్పెఁ దొంగలిఱెప్పల్

క. ఘనమగురాగద్వేషా, ద్యనవస్థానంబు చపలకాఖ్యము హర్షం
బన నొప్పు నుత్సవాదులఁ, జనుఘర్మజలాదికృత్యసక్తిఁ దలంపన్.

చపలత కుదాహరణము—

క. నారి హరిఁ జూచె మృదుహా, సారూఢతఁ దరలదృగ్విహారము లెసఁగన్
హారములు ముట్టి చూచుచు, సారెకుఁ గర్ణోత్పలంబు చక్కఁగఁ జేయున్.

హర్షమున కుదాహరణము—

చ. సరసులఁ బద్మకుట్మలమిషంబునఁ జేసినతొంటిసీతప
శ్చరణఫలంబ యిప్పుడు కుచద్వయమై యివె పూను మన్మనో
హరుఁ డగుకృష్ణుఁ డిచ్చిననిరంతరకల్పలతాప్రసూనసుం
దరవనమాలికామృగమదద్విగుణీకృతగంధబంధురన్.

—। ఆవేగజడతలు ।—

క. క్రమమున నిష్టానిష్టా, గమచేతస్సంభ్రమమ్ముఁ గనుఁగొన నావే
గము; మఱి యిష్టానిష్టా, గమనాప్రతిపత్తినామకము జడత యగున్.

ఆవేగమున కుదాహరణము—

చ. అడరఁగ గోపకృష్ణుని విహారమహోత్సవభేరి మ్రోయఁగాఁ
బడఁతులు చూడ వేడ్కపడి భాసురరత్నవిభూషణాఢ్యము
ల్వెడ వెడ సంతరించుచును వీడ్వడఁ బూనుచు సంభ్రమించుచు
న్వడిఁ జనుదెంచి యెక్కిరి సువర్ణమయోన్నతసౌధశృంగముల్.

జడత కుదాహరణము—

క. పటుగతిఁ గృష్ణుఁడు తనముం, గిటికిం జనుదేరఁ గని సఖీజనులకు ముం
దట నుపచార మొనర్పదు, నటు గదలదు గదలకుండ దతివ ముదమునన్.

—। గర్వవిషాదములు ।—

క. అవిరళమదమున నన్యుల, కవమానముసేఁతవలన నాత్మోత్కర్ష
వ్యవసాయత గర్వ; మపా, యవిహీనత్వము విషాద మగుఁ జింతింపన్.

గర్వమున కుదాహరణము—

క. పెరుఁగుచు నఱుగుచు నుండును, హరిణాంకుఁడు కాలి గోర నైనను బోలం
డరయఁగ నావదనమునకు, సరి యెట్లగు నంచు నొక వ్రజస్త్రీ పలుకున్.

విషాదమున కుదాహరణము—

క. ఓరమణి నన్ను విడిచి ము, రారిఁ దగిలె మనసు నేనె యనుపఁగఁ జని యో
మారుఁడు నన్ను విడిచిపోఁ, డేమాపున నైన నింక నెయ్యది తెఱఁగే.

— । ఔత్సుక్యనిద్రలు ।—

క. కడువేడుకపడి మనమునఁ, దడవోర్వమి యుత్సుకత్వదశ; ప్రియుఁ గలలోఁ
బొడగనుచింత నిమీలన, మడరఁగ నిద్ర యనుపేర నభినుతి నొందున్.

ఔత్సుక్యమున కుదాహరణము—

క. ఎలమిఁ గై చేసి గోపిక, లలరన్ హరిఁ జూచువేడ్క లంతంతకు నొ
త్తిల నెట్టకేల కోర్చిరి, నలినాక్షాగమవిలంబనము హృదయములన్.

నిద్ర కుదాహరణము—

క. ఒడికంబగు హరిఁ గలలోఁ, బొడగని యుపగూహనేచ్ఛఁ బొరయుటఁ జూఁడీ
వెడమొగిచినకన్నులతోఁ, బడఁతి బయల్పొదువఁ దొడఁగెఁ *బాహుపుటములన్

— । అపస్మారసుప్తులు ।—

క. భావింప మోహదుఃఖా, ద్యావేశము తాపకారి యగుచు నపస్మా
రావహ మగు; నేమిటనుం, బోవని సుఖనిద్రపేరు భువి సుప్తియగున్.

అపస్మారమున కుదాహరణము—

చ. అలఘుతరోగ్రవక్త్రుఁ డగు నంగభవుం గలలోనఁ గాంచి త్రో
య్యాలి తనుఁ గావు కావు మను నస్ఫుట వాక్యము లుగ్గడింపుచుం
బిలుచుఁ బికద్విరేఫములఁ బిల్వదు చేరువ నున్న బోటులం
దలచుచు లేచి త్రిమ్మరు గదాధర కైకొనఁ బంత మిత్తఱిన్.

సుప్తి కుదాహరణము—

క. నలినోదరు మృదులాంకము, తలగడగా నిద్రనొంది తరుణి ప్రభాతం
బోలసిన సుఖపరవశతం, దెలియ దతఁడు మేను సఱచి తెలుపుచునుండున్.

— । ప్రబోధామర్షములు ।—

క. తెలిసి కనువిచ్చి గొబ్బున, నలవడఁ జూచుట ప్రబోధ మది; మఱి యపరా
ధులయెడఁ జూచుచుఁ బైకొను, నలుక యమర్ష మని తెలియుఁ డది భావజ్ఞుల్.

ప్రబోధమున కుదాహరణము—

క. నిద్రాపమయంబున బల, భద్రావరజుండు పాణిపంకజముల ను
ద్యద్రాజవదనకుచములు, ముద్రించినఁ దెఱచె నేత్రములు సంప్రీతిన్.

అమర్షమున కుదాహరణము—

క. భానుఁ డపరగిరి దాఁటిన, మీనాంకుఁడు గోపసతులమీఁద నమర్షా
నూనమతి నిక్షుచాపము, లా నందె ముకుందుఁ డచటఁ దడయుట తగునే.

—। అవహిత్థోగ్రతలు ।—

క. పొడమిన హర్షాదుల నెడ, నడఁచుచు దెచ్చుకొని యుంచు టవహిత్థ మగున్
వడిఁ బ్రతిపక్షులఁ బొడఁగని, యొడఁగూడిన చండభావ ముగ్రత యయ్యెన్.

అవహిత్థ కుదాహరణము—

క. తరుణులు గోష్ఠివశంబున, హరిగుణములు చెప్ప నవనతానన యై తాఁ
జరణాంగుష్ఠంబును గొని, సరవిన్ని భూతలంబు వ్రాయుచునుండెన్.

ఉగ్రత కుదాహరణము—

క. ఆ చెలువ కటాక్షోల్కా, గోచర మై మిగులఁ గందెఁ గుసుమదాస్త్రుఁ డిచే
నీ చెలువకుఁ దాపప్రద, మౌ చిత మగుఁ గూర్పుమా పయోరుహనాభున్.

—। మతివ్యాధులు ।—

క. దీనికి నిది యర్థం బని, కానుపు తత్పరత చేష్ట గలుగుట మతి; యొం
దేని నొక రోగమున నవ, మానంబునఁ గాయము దప్తమును వ్యాధి యగున్.

మతి కుదాహరణము—

క. నాతీ సంశయ మేల మ, హీతలమునఁ జంద్రుఁ డగు నుపేంద్రుఁడు వినుమా
యాతని కరములు సోఁకిన, నేత్రలు శశికాంతమణులవిధమై యునికిన్.

వ్యాధి కుదాహరణము—

క. తపసశి హరిఁ బాసి* పొందఁగ, బెరియఁగ శశికాంత సౌధమెక్కిన నచటం
దహనవశవ్యజనముఁ గప్పురమును బూఁబాన్పుఁ గావిపుట్టము వలసెన్.

—। ఉన్మాదచరమములు ।—

క. ఇది చేతనం బచేతన, మిది యని వివరింపలేని దిల నున్మాదం;
బది యతఁ బరమాత్మోచిత, సదుపాయముఁ దలఁచెనేని చరమాఖ్య యగున్.

ఉన్మాదమున కుదాహరణము—

క. బృందావనమున కొకవని,తం దోకొని కృష్ణుఁ డరుగఁ దక్కిన వనితల్
కందర్పవికృతి నడుగుదు, రందలి తరువులను లతల నాతని త్రోవల్.

చరమమున కుదాహరణము—

క. మురరిపుఁ డరుదేరని తన, శరీర మేటికని యొక వ్రజస్త్రీ గోరుం
బరిపూర్ణచంద్రపొడుపును, సురభిసమీరాగమంబుఁ జూతాంకురమున్.

---

* హరిబాళి.

—॥ త్రాసవితర్కంబులు ॥—

క. ఏమఱుపాటునఁ జిత్తము, తా మిగులం జెదరెనేని త్రాసం బయ్యెన్;
వేమఱు బహుసంశయములఁ, దా మదిఁ దలఁపోయునది వితర్కం బయ్యెన్.

త్రాసమున కుదాహరణము—

క. ఒకగోపిక లక్ష్మీనా
యకుతోఁ బొలయలుకనూఁడ నడ నెఱిఁగినయ
ట్లొకయుఱు మప్పుడ యుఱిమినఁ
జకితహృదయ యగుచు నతనిఁ జయ్యనఁ బొదివెన్.

వితర్కమున కుదాహరణము—

ఉ. అక్కటనామనం బతనియందు దృఢంబుగ నిల్పి వెండి యొం
డెక్కడనేనియు న్నొగయ దించుకసేపును నాజనార్దనుం
డెక్కడ నామనోరథము లెక్కడ యెక్కడికెక్కడంచు నే
దిక్కును జేరలేక సుదతీమణి దాఁ దలపోయు నాత్మలోన్.

క. పాటించి యొనర్చితి నీ, పాటిఁ ద్రయస్త్రింశదుదితభావార్థంబుల్
తేటపడఁ ద్రయస్త్రింశ,త్కోటివిబుధసేవ్యమానకోమలపాదా.

క. ప్రకటముగాఁ రత్యాది. ప్రకరణ మిది యింక నవులఁ బ్రణుతి పనగున్
సుకవు లలర శృంగార, ప్రకరణమును నాయకోత్తరప్రకరణమున్.

క. నవనీతరసవిలోలుఁడు, భవనీరధితరణకరణపరిణతుఁడు సుధా
ర్ణవతల్పుఁ డనంతుఁడు మా,ధవపురిమందిరుఁడు వ్రజవధూవరుఁ డుర్విన్.

గద్యము—ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుకవిజనవిధేయ అనంతనామధేయప్రణీతం బైన రసాభరణంబునందు రతిగుణప్రకర్షంబును సజాతీయవిజాతీయవిశేషంబును విభావానుభావసాత్త్వికభావసంచారికభావంబుల లక్షణంబులును రత్యాదిప్రకరణము నన్నది

ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

రసాభరణము.

తృతీయాశ్వాసము.



క. శ్రీశుఁడు శృంగారరసా, నీశుఁడు భువపట్టణేశుఁ డింద్రాదిదిశా
ధీశమనోహరుఁడు హృషీ, కేశుఁడు రక్షించు రుక్మిణీశుఁడు మమ్మున్.

క. మఱి సర్వరసోత్కృష్టత, నరయుచు బహుసంపదలకు నత్యాస్పద మై
మెఱసిన శృంగారరసము, తెఱఁ గంతయు విస్తరింతుఁ దేటపడంగన్.

మ. భువి శృంగారము రెండుచందములు సంభోగంబు నవ్విప్రలం
భవిధంబు న్మఱి విప్రలంభము చతుర్భావంబు లైయుండు నె
య్యవి యంటే నభిలాష యీర్ష్య విరహాఖ్యానానువాసంబు లి
ట్లు వివేకింపఁదగు న్విచక్షణులు త్రైలోక్యైకరామామణీ.

క. ఆలోకనభాషణములు, నాలింగనచుంబనములు నాదిగ నెన్నం
జాలిన బహురతిశక్తి, శ్రీ లవి సంభోగనామశృంగారంబుల్.

అభిలాషాదులు—

ఉ. చూచితి నేత్రపర్వముగ శూరకులాంబుధిచంద్రుని న్సుధా
వీచులకంటెఁ దియ్యనయి వీనుల సోఁకెఁ దదీయవాక్యముల్
నాచనుదోయి కబ్బె జతనంబుగఁ దత్పరిరంభసౌఖ్యము
ల్వాచవి చేసె నవ్విభునివాతెఱ ధన్యత నొందితిం జెలీ.

చ. కలయకమున్ను రాగ మనికం బగునే నభిలాష యిద్దఱుం
గలసినమీఁదఁ బాయుట తగ న్విరహంబు నిజేశుఁ డొండు తొ
య్యలిఁ గనయంగ నవ్వనిత యల్గుట యీర్ష్య విదేశవాసుఁడై
నిలుచుట దాఁ బ్రవాసము గణింపఁగ నన్నియు విప్రలంభముల్.

వ. అభిలాషహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన.

ఉ. వీనుల కింపొనర్చువరవిందదళేక్షణురూపసంపదల్
గానఁగఁ గోరు లోచనయుగం బిదె యిప్పుడు తృప్తిఁబొందె నా
మేనికి ఘ్రాణజిహ్వలకు మేలగుసౌఖ్యము లెప్పు డబ్బునో
మానిని యింతలోన నవమన్మథుఁ డెంత యలంచునో కదే.

వ. ఈర్ష్యాహేతుకం బగు విప్రలంభం బెట్టి దనిన—

ఉ. ఏమని యెన్నవచ్చుఁ గమలేక్షణు చేఁతలు నాకు నిచ్చటం
బ్రేమ నటించి పోయి పరభీరుత భీరును నొయ్యఁ జేరి పో
రామి యొనర్పఁ జొచ్చె నుడురాజముఖీ కనుఁగొంటె యింకఁ దా
నా మొగ మెట్లు చూచుఁ *దగునా తన కీకపటప్రయోగముల్.

వ. విరహాఖ్యానహేతుకం బగు విప్రలంభ మెట్టిదనిన.

ఉ. తానును నేను గూడి విరిదమ్మికొలంకులపొంతఁ బుష్పితా
నూనరసాలసాలములయొక్క లతాసదనంబులందు నిం
పూనఁగ సంచరించుగతు లుల్లమునందుఁ దలంపఁ బాడిగా
దే నలినాక్షుఁ డేల చనుదేఁడు సఖీమణి యేమిచేయుదున్.

వ. ప్రవాసహేతుకం బగువిప్రలంభ మెట్టిదనిన-

చ. మధురకు నేగుచుండి మధుమర్దనుఁ డన్నని పోనఁ బాపమే
బుధనిధి యిప్పు డేల కొనిపోవ నటంచు మది న్వియోగతో
యధిఁ బడి గోపకాంత భయమందు; ముకుందుఁడు నన్వినా యిటే
విధమునఁ దూలునొక్కొ వ్రజనీధులనంచుఁ దలంచుఁ గూరిమిన్.

క. ఇట్టుల మఱియును సొంపెసఁ, దిట్టనఁ గరుణాత్మకాభిధానం బన ర
మ్యమ్ము మమానాఖ్యవియో, గమ్ము ననం గృతుల నెన్నుగతు లెఱయుదురున్.

క. వనితపరోక్షంబునఁ బతి, యును నాయుని పరోక్షమునఁ బరయాంగనాక్షియు నో
డన మొనరించుట వర్ణిం, చినఁ గరుణాత్మకవియోగశృంగార మగున్.

—। ఉదాహరణము ।—

చ. జగమునఁ బుష్పదామకము చంపెనె దయ్యును నాయురస్థలిం
దగిలి యిదేల చంపదు నితంబిని నేటికిఁ జంపెనో విషం
బగు నమృతంబు నొక్కసమయంబున నావిషము న్సుధారసం
బగు విధిచేత లిట్టివి గదా యని ప్రొక్కె నజుండు నెవ్వఁగన్.

ఉ. ఎక్కడికేగితే మదన యిందుఁడు గందఁడు శూలిచేత నిం
కెక్కడ నింత పుట్టు నని యెప్పుడ నింత యెఱింగి రత్యుదా
మక్కున లుప్పతిల్లుటలు మాని శిలాప్రతిమావిమానతన్
మిక్కిలి వాసి గాంచె తరుణీతరుణావలి నీవు లేనిచోన్.

క. మానిని పతియెడ నేమిట, నేని యతని గవియనొల్ల నే నని మిగులం
బూనినయునికికి వర్ణన, మానాఖ్యవియోగ మనఁగ మహిలోఁ జెల్లున్.

* దగు వాతని కీ.

ఉ. మానను యూఁది నేనతని మానితిఁ బొమ్మని పాసియున్నచోఁ
దానును మోసపుచ్చి సతతంబును గృష్ణుని తోడిగోష్టికి
న్మానస మేల పోవు తుది నన్నును బాదుగదల్చునో కదా
వానిచలంబె చెల్లు నని వందుఁ దలోదరి సంశయంబునన్.

వ. మఱి ద్వాదశావస్థ లెట్టి వనిన:

క. అరయఁగ శృంగారం బం, కురితము మఱి పల్లవితము కుసుమిత మనఁగాఁ
బరువడి ఫలితంబునునై, పరఁగు నవస్థాంతరములు పంక్తిం దగుచున్.

వ. కొందఱుమతంబున దశావస లనియుం జెల్లు నవి యట్లుండెఁ గామశాస్త్రానుసారంబు లగుద్వాదశావస్థ లెట్టి వనిన చక్షుఃప్రీతి, మనఃసంగంబు, సంకల్పంబు, ప్రలాపిత, జాగరంబు, కార్శ్యంబు, అరతి, లజ్జాత్యాగంబు, సంజ్వరము, ఉన్మాదంబు, మూర్ఛనంబు, చరమంబు నాఁ బరగు వీనిలక్షణంబున కుదాహరణంబులు.

క. ప్రియు నాదరమునఁ జూచుట, నయనప్రీతియగు; మఱిమనస్సంగిమగుఁ
బ్రియుచెంతఁజిత్త మిడుట; ని,శ్చయముగఁ బ్రియువలనికోర్కి సంకల్పమగున్.

చక్షుఃప్రీతి కుదాహరణము—

చ. విమలకపోలభాగముల వెన్నెలనిగ్గులలీల మందహా
సములు నటింపఁ గన్గొనలచాయఁ దటిల్లత లంకురింప దే
హము హరినీలరత్ననివహద్యుతితోఁ దులఁదూఁగ సర్వలో
కము నలరించుశౌరిఁ బొడగంటి సఖీ ధ్రువపట్టణాధిపున్.

మనస్సంగతి కుదాహరణము—

చ. భ్రమరము కమ్మదేనియలు పాయలుగ్రోలుచుఁ దత్ప్రసూనగు
చ్ఛములఁ బ్రసక్తమై వెలయుచాడ్పున నాహృదయంబు చూచితే
కమలదళాక్షి యాదవశిఖామణిభవ్యగుణామృతప్రవా
హముననె యోలలాడుచు నొకప్పుడు నన్నుఁ దలంప దేమియున్.

సంకల్పంబున కుదాహరణము—

ఉ. త్రిప్పులఁ బెట్టి నన్నిటు రతిప్రియుబారికిఁ ద్రోచి నెమ్మదిం
గొప్పునఁ గమ్మక్రొవ్విరులకు న్మధుపంబులు సందడింపఁగా
నొప్పులకుప్పయై ధ్రువపురోజ్జ్వలవీథులఁ గ్రాలుశౌరి నే
నెప్పుడు చూతునొక్కొ మెఱుఁగెక్కినచూపులు చొకళింపఁగన్.

కం. వెలయఁగఁ బతిఁ గొనియాడుట, తలఁపఁ బ్రలాపిత; మనోవ్యథం బారలుచుం గో
మలి కనుమూయమి జాగర, మలఁత తనుత్వంబు కార్శ్యమనియెడుపేర్మిన్.

ప్రలాపిత కుదాహరణము—

చ. రసికుఁడు దానశోభి మధురప్రియభాషణశాలి సంతతో
ల్లసితముఖారవిందుఁడు కళానిధి సౌమ్యుఁడు యౌవనద్యుతిం
బసగలవన్నెకాఁడు ఘనపట్టణనాయకుఁ డంచు జాణ లిం
పెసఁగఁగఁ బ్రస్తుతింతురు గదే యతఁ డేటికి రాఁడు నెచ్చెలీ.

జాగరమున కుదాహరణము—

చ. గెలిచితి నెట్టకేల కరిగెన్ దిన మంచు మదిం దలంపఁగా
నొలసినయీనిశాసమయ ముత్పలబంధునిఁ దెచ్చె వాఁడు వె
న్నెల వలవైచె మీఁద రమణీ మొరసెన్ స్మరువింటినారి య
న్నలినదళాక్షుఁడుం దడసె నా కిటుఁ గంటికి నిద్ర వచ్చునే.

కార్శ్యమున కుదాహరణము—

ఉ. నీడగు లీల యద్భుతము నీరజలోచనుసంగమీయకం
బాడట సందిదండ యగునా మహి నెవ్వరికైనఁ గానునుం
జేన యనంగ దేహమును జేదగితెం దుది నింక నీమనః
ఖేదము మాను మమ్మ యెఱిఁగించెద నింతయుఁ గైటభారికిన్.

కం. వరునిదెస వేడ్క యుడుగుట, యరతి; నిజాచార మెడల నందిన ప్రేమ
స్థితి లజ్జాత్యాగ; మనా, స్మరపరితాపంబు పేరు సంజ్వర మయ్యెన్.

అరతి కుదాహరణము—

ఉ. కైరవబంధుబంధురవికాసవిలాసము లేల మందసం
చారిత నొప్పు నమ్మలయశైలసమీరము లేల యొప్పునీ
కీరముపల్కు లేల పరికింపఁగ నవ్వనలీల లేల శృం
గారము లేల నాకుఁ జెలి కంజదళాక్షుఁడు రాక తక్కినన్.

లజ్జాత్యాగమున కుదాహరణము—

చ. అలికులవేణి యేది సమయంబుగఁ జేసిరి మున్ను భూమిలో
లలనల కెల్ల నీవది యలంఘ్యముగాఁగఁ దలంపు మమ్మ పూ
విలుతుని చేతలం గలఁగి వేఱొకత్రోవలఁ బోకుమమ్మ నీ
తులువడి చూడుమమ్మ కమలేక్షణుఁ దెచ్చెద నింతలోపలన్.

సంజ్వరమున కుదాహరణము—

చ. చెలులు ప్రయత్నపూర్వముగఁ జేయుచునున్న హిమోపచారముల్
తలఁపఁగ వమ్ములో యెఁ బరితాపభరం బుడుపంగఁజాలు నీ
యలఘుచికిత్స యొండెఱుఁగ మచ్యుత నీకరుణామృతంబు పైఁ
జిలికి లతాంగికిం దనుపుసేయఁగదే యిదె నీకు మ్రొక్కెదన్.

క. చేతనము నచేతనము, న్నాతతముగ నేరదేని యది యున్మాదం;
జేతెలివియు లేనిది మూ, ర్ఛాతిశయము; చరమయత్నమది చరమనుమాం.

ఉన్మాదమున కుదాహరణము—

చ. చెలులకు నేటికిం బ్రియము సెప్పఁగ నే నుదకంబు వోసి కో
మలముగఁ బెంచినట్టియెలమావికిఁ జెప్పిన్ఁ బోయి రాదె పెం
దలకడ నొంటిఁ బో వెఱతుఁ దా నని పల్కెడుఁ బోఁడునంపనే
లలితలతావితానము నిలాధరుపాలికి దూతవృత్తికిన్.

మూర్ఛ కుదాహరణము—

చ అతులతపఃప్రభావమహితాత్ములకైనను గానరాని య
చ్యుతుఁడు లతాంగి నెమ్మనము సొచ్చి సుఖస్థితి నున్నవాఁడు నేఁ
డతని భజించె మంచు శ్రవణాములు దద్గతవృత్తినుంట నా
యతివ సఖీజనంబు భయమందఁగ నున్నది నిశ్చలాకృతిన్.

చరమ కుదాహరణము—

చ. పడుచనో పైదనో యలయఁబ్రాయము నొంది యశోద నెయ్యపుం
గొడుకు భజింపలేని బ్రదుకున్ బ్రదుకా యది యేల నాకు మా
మిడిచిగు రేమి బ్రాంతి యటమీఁదట వెన్నెల యొంత నవ్వన
స్నేహపు మనోజుఁ జేపఁగ సహింతు నె బోటి యనాశుచాపృసన్.

క. చరమపెనకు లక్షణ మిట్టరసి యెఱుఁగవలయుఁ గాని యుదాత్త సలక్షం
బురుషునితోడిసమాగము, పరితోషము చెప్పవలయు భవ్యార్థముగన్.

ధన్యతి కుదాహరణము—

చ. పవడమమీఁదఁ గస్తురి యిభస్ఫుటకుంభములందు సంకుశ
ప్రవిహితరేఖ లాయెగువ భావజనూత్నసితక్షతంబు లీ
యువతికి భూషణస్ఫురణ నొప్పుచునున్నవి చూడ రమ్మ మా
ధ్రువపురినాథుమన్ననఁ బ్రమోదతఁ బొందిన చిహ్నలన్నియున్.

వ. మఱి సంభోగవిశేషం బగు పంచవిధశృంగారం బెట్లనిన:—

క. శృంగారభంగు లైదు నై, యంగులు వాగ్వేలసనంబు రహి నైపథ్యం
బంగక్రియ*సంకీర్ణము, సంగతముగ మిశ్రమనఁగ జనుఁ గంసారీ.

గీ. తలఁప వాగ్వృత్తి సంకీర్ణములును క్రియలుఁ
బరఁగు నొక్కొక్కవిధము నైపథ్య మైదు
తెఱఁగులై యుండు మిశ్రంబు త్రివిధ మి
ట్లు ద్వాత్రింశశ్శృంగార మేకాన్నశాంచితముగ.

క. తనమదిఁ గలసంతోషము, ననజాణన తాన చెప్ప వాగ్వృత్తి యగుం
దనచెయ్వులు నెచ్చెలులకు, ననయము గానంగ్నైన నది క్రియయయ్యెన్.

వాగ్వృత్తి కుదాహరణము—

క. కిన్నెలపండుగ నుమ్మా, నన్నుఁదమ; తప్పణచయము గా పీనుల కెమ్మోత్తం;
బెన్నఁగఁ దత్పరిరంభణ, మన్నిసుఖంబులకు నెక్కు పతివా నాకున్.

అంగక్రియ కుదాహరణము—

క. తొయ్యలిహారికెఁగిలిఁగని, పయ్యెద పెనుఁగెనకునూతఁపలుచుట తగుఁబో
అయ్యధరముపై నంగుళి, మొయ్యనఁ గదియించెఁ బాదహుఁడుట తగునే.

క. ఎందును నైపథ్యమునకుఁ, జందనభూషాంబర ప్రసవములు వేర్వే
ఱొందుఁ జతుర్విధ మొక్కటి, యందంబుగఁ బంచవిధములై యలరుజనునుగుఁ.

అనులేపనశృంగారమున కుదాహరణము—

క. వనితకు హరియొనరించిన, నునుబూఁతలు మకరికాపు[illegible]
[illegible]

ఆభరణశృంగారమున కుదాహరణము—

క. యువతి రత్నాభరణము, లనయముల[illegible]
త్నవవాంఛ నిడను నిజేచను[illegible]

వస్త్రశృంగారమున కుదాహరణము—

క. అలఘునుచకలశయుగళము, [illegible]
న్నులకింపాసఁగవలయునని†, [illegible]

*వాగ్వేలసనంబు నైపథ్యంబున్ అంగక్రియ— మూలము.

†కన్నులకింపాసంగవలయునని తన— మూ.

మాల్యశృంగారమున కుదాహరణము—

క. హరికృతకుసుమసముచిత, కరపదకటకంబు లమరెఁ గాంతకు నిండిం
దిరబృందనినదఘుమఘుం, కరణము లవి యప్రయత్నకలితము లయ్యెన్.

చతుర్విధశృంగారమున కుదాహరణము—

క. హరివేషము దనయుంతః, కరణంబున కెంతప్రియము కాని సువర్ణాం
బరమును మకరకటకముఁ గస్తురియును వనమాలికయును సువతిధరించెన్.

క. నైపథ్యము వాక్ప్రీతియు, నేపారఁగ క్రియయుఁ గూడెనే సంకీర్ణం
బై పరఁగు రెండు రెండు స, మీపంబుల నిలిచెనేని మిశ్రము గృతులన్.

సంకీర్ణశృంగారమున కుదాహరణము—

క. దర్పణముఁ జూచి తిలకము, దీర్పఁగ నగవులకు వెనుకవెంప నిల్చినఁ దా
నేర్పడఁ గని సరసోక్తు లెలర్ప నతివలేచి కుచములం గొనివె హరిన్.

నైపథ్యక్రియామిశ్రమమున కుదాహరణము—

క. అభినవశృంగారముతోఁ, ప్రభగల జంబీరఫలము బాలకి చేతన్
రభసమున నందికొనియెద, విభగమనా మనవిశంక్రి కెమనేగెన వే.

వాక్ప్రీతిక్రియాత్మకమిశ్రమున కుదాహరణము—

క. హరిమురళీనాదమువినఁ, గరతాళధ్వనులు చెలఁగఁగాఁ గలకంఠ
స్వరములఁ బాడుచు నాడిరి, గురుతరమోదమున దివ్యగోపిక లెల్లన్.

వ. మఱి భావోదయాది చతుష్టయం బెట్టి దనిన—

క. తనరఁగ భావోదయమును, జను భావశమంబు భావసంధియు బుధరం
జన మగు భావశబలతయు, మునుకొని సంచారిభావములు దీపించున్.

ఉ. ఏ దెసఁ టయ్యెడ భావ ముదయించు మనంబున నివ్విధంబు భా
వోదయ, ముద్భవించునది యొప్ప శమించుట భావశాంతి, స
మ్మోద మొకఁ రసద్వయము ముట్టి జనించుట భావసంధి, ప్ర
స్లోదవిధేయభావశబలత్వముగు న్బహుభావసూచనన్.

భావోదయమున కుదాహరణము—

క. తెలివాలికకన్నులక్రొ, మ్మెఱుఁగులుఁ గుచకఠినతయును మెచ్చులె హరికి
న్నెఱిమీనై తాఁబేలై, వఱలె నతం డనిన నింతి వదనము వంచెన్.

భావశాంతి కుదాహరణము—

క. పొలయలుకఁజేసి భామకుడి, నొలసినకోపంబు చరణయుగళముపైఁ జూ
పులు నిలుపు ప్రియునిమదనా, కులత్వమునశాంతిఁబొందె గోపాంగనకున్.

భావసంధి కుదాహరణము—

క. అసురలపై దంష్ట్రెత్తిన, యసిశార్ఙ్గాయుధుని నిశ్చలాంగములను బెం
పెసఁగనుదయించెఁబులకము,లసమపటహానినదములఁ బ్రియావచనములన్.

భావశబలత కుదాహరణము—

క. నానోముఫలముసుమ్మీ, శ్రీనిధి ననుఁ జూచి సన్న సేసెఁ గులస్త్రీ
లీనీతి మెచ్చనేర్తురె, మానితిఁబో బ్రదుకుఁ గలదె మదనునిచేతన్.

వ. మఱి రససంకరంబులు (ఎట్టివనిన)—

క. రసములు రెం డొకచోట నై, రసి వచ్చిన నివ్విధంబు రససంకర మై
యెసఁగునుశృంగారముతోఁ, బొసఁగరసములింటుఁ*జెల్లముగ రచియింతురు.

శృంగారహాస్యసంకరము —

క. కదలక తమాలపోతము, తుదిఁ జేగి వసించియుండఁ దొయ్యలి కృష్ణా
వెదిరింపకు మెఱుఁగుసుమ ని, కదలక హరికిఁబుఁదమఁడి కలకల నవ్వెన్.

శృంగారరౌద్రసంకరము—

క. విహగాధీశుఁడు భామా, సహితముగ గృహీతపారిజాతోజ్జ్వలుఁడై
మహికి నరుదేర వెనుకొను, సహస్రనయనుఁగని కవిసె సక్రోధుండై.

శృంగారకరుణాసంకరము—

క. ఇఱిచనుగవలభరంబుల, నఱగొనులు వడఁకఁ గాళియహ్రదముసతుల్
మొఱ లిడుచు వచ్చి కృష్ణుని, యఱకాళ్లం దలలు మోపి రస్రులుదొరఁగన్.

శృంగారవీరసంకరము—

క. సెజ్జకయు గనయముఁ బయ్యెద, చెఱఁగున బిగియించి విల్లు చేకొని సురల
దఱుఁ బొగడ నసురవీరునిఁ, బఱపుదు నని సత్యభామ బాణముఁదొడిగెన్.

శృంగారభయానకసంకరము—

క. పడగలసర్పముపై నీ,కొడుకు కాడెడు నన్న నందగోపిక కడుఁద
ల్లడమునఁ బెదవులు దడుపుచు, వడఁకె బవనచలితకల్పవల్లియ పోలెన్.

*రసము రెండు- మూ.

తృతీయాశ్వాసము.

శృంగారాద్భుతసంకరము—

క. నున్ననితమాలలతపై, నున్నది గిరియుగము మీఁద నుడుపతి యటమీఁ
దన్నిబిడతిమిర మనఁగాఁ, జెన్నగు వ్రజవనిత శౌరిఁ జేరి భజించెన్.

శృంగారశాంతసంకరము—

క. ధ్రువునకు దివిజయువతులా, త్తవిలాసముఁ జూపవచ్చి తద్విమలతపః
ప్రవణంబున నందఱు వీ, తవికృతులై చనిరి పేదతరుశాఖలపోలెన్.

రౌద్రబీభత్ససంకరము—

క. భ్రూలత ముడివడఁ జక్రజ్వాలలు నిగుడంగ నండజధ్వజుఁ డార్చెన్
గీలాలమాంసఖండక, పాలమయము చేసె నసురభటసైన్యములన్.

క. అరయంగ మఱియు రసనం, కరము లిట్టులు విస్తరింపఁ గలుగును మహాస
ర్వరసాంతరములయందును, విరోధిరసమొకఁడు దక్క విస్తృతకృతులన్.

క. అప్రతిమంబగు శృంగారప్రకరణ మిట్లు భాసురం బయ్యె నితాం
తప్రాభవ నానస్చైదలో, కప్రీతిగ నింకనాయకప్రకరణముల్.

క. ధ్రువపురినాథుఁడు దివిజ, ప్రవరకిరీటతటరత్నరంజితనిజపా
దవిమలపీఠుఁడు భూగో,లవిభుఁడు రక్షించు మిమ్ము లాలితకరుణన్.

గద్యము:- ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధ వాగ్విభవ తిక్కనామాత్యసంభవ సుకవిజనవిధేయ అనంతనామధేయప్రణీతంబైన రసాభరణంబునందు శృంగారవిశేషంబులగు నవస్థాంతరముల విధంబును ద్వాదశావస్థల విధంబును బంచవిధశృంగారంబును భావోదయాది చతుష్టయంబును రససంకరంబుల తెఱంగును శృంగారప్రకరణంబునన్నది తృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

రసాభరణము.

చతుర్థాశ్వాసము.

క. శ్రీనాయకుఁ డఖిలధరి, త్రీనాయకుఁ డబ్జభవాది [illegible] మునిశ్రే-
ణీనాయకుఁ డీస్తవనగ, నీనాయకుఁ [illegible] నా [illegible] మను [illegible] .

వ. నాయకప్రకరణం బెట్టిదనిన, నాయకత్వంబు ప్రధాననాయకులు, సర్వరససాధారణనాయకులు, కేవలశృంగారనాయకులు [illegible] వైపరీత్యనంబుఁ బ్రధాననాయకులు [illegible] నుండెడు నున్న యి [illegible] గులు వివరించెద.

—(సాధారణనాయకులు)—

క. ఎలమి నుదాత్తోద్ధతులన, లలితుఁడు శాంతుఁడును నా [illegible] నాయ [illegible]
ష్ఠుల ధీరపూర్వ లనువారలు నలువురు నా [illegible] .

అందు ధీరోదాత్తుఁడు—

క. భూరికృపామృతరసవి, స్తారుఁడు ధీరుఁ డతిస త్త్వ [illegible]
ధీరుఁ డధికకథనుఁ డనఁగా, ధీరోదాత్తుండు సంస్తుతిఁ [illegible] .

ఉదాహరణము—

క. తనుఁ బొగడ సహింపఁడు శ, త్రుని నైనం దెగి [illegible]
గినుకయుఁ దోఁపఁగనీఁ డా, ననమునఁ [illegible] .

ధీరోద్ధతుండు—

క. సులభక్రోధుఁడు మాయా, జలనిధినావికుఁడు దర్పసామర్థ్యయుతుం
డిలఁ జాడవృత్తుఁ డనఁగా, వెలయును ధీరోద్ధతుండు విపు [illegible] .

ఉదాహరణము—

క. రక్కసులు మీరు మీరుచు, రక్కసునై నిలిచి రిపుఁడు రాముని [illegible]
చిక్కి తిరి పొందుచుఁ గపు, లక్కజముగఁ గడపు [illegible] .

ధీరలలితుఁడు—

క. వివిధకళానిపుణుఁడు సుఖ, నివహంబులతానకంబు నిశ్చింతుఁడు నా
వవనిఁ బచరించునాతఁ డ, లవ్రునం బొగడొందు ధీరలలితుం డనఁగన్.

ఉదాహరణము—

చ. అనఘుఁడు ధర్మసూనుఁ డఖిలావనికిం బతియయ్యె మత్సుతుల్
సునిశితశస్త్రలాజిముఖశూరులు భారము లేదు నాకు నీ
యనిమిషభూరుహం బభిమతావహ మంచు వధూసమేతుఁడై
మనమునఁ జింత వంత యణుమాత్రము లేక సుఖించు శౌరిదాన్.

ధీరశాంతుఁడు—

క. ధీరుఁడు ప్రసన్నచిత్తుఁ డు,దారకృపాన్వితుఁడు నాయకుఁ డుత్తముఁ డగుచుం
కేవలభూభవకులజనితుం, డారయఁగా ధీరశాంతుఁ డన విలసిల్లున్.

ఉదాహరణము—

క. హరిచేతఁ గుచేలత్వం, బరుదుగఁ బిమ్మటనియు సంపదాఢ్యుండై యు
స్థిరతఁ గని శాంతభావముఁ, బొరసి సుశీలుఁ డన విప్రపుంగవుఁ డొప్పెన్.

—॥ నాయకనాయికాప్రకరణము ॥—

క. పరఁగ శృంగారరసం,బున కాశ్రయణంబు గాన బుధులెల్లను నే
లనునట్లుగ నొనరించెద, ఘననాయకనాయికాప్రకరణం బెల్లన్.

క. అనుకూలుఁ డనఁగ దక్షిణుఁ, డనధృష్టుం డనఁగ శఠసమాహ్వయుఁ డనఁగా
మును చతురత గలశృంగారనాయకులు పేరి నల్వురం దెలియనగున్.

అనుకూలనాయకుని కుదాహరణము—

ఉ. లేరె పదాఱువే లనఁగ లెక్కకు నెక్కినరాణివాసముల్
శౌరికి వారితోఁ బ్రియము చాలఁగఁ గల్గదు సత్యభామకున్
భూరివిశేష మవ్వనితపుణ్యము నిక్కృపాసమృద్ధియో
యారయఁ బారిజాత మిల నన్యులకు న్ననుకూలుఁ డెవ్వఁడున్.

దక్షిణనాయకుని కుదాహరణము—

ఉ. హారము లిచ్చె నాకుఁ జెలి యారతిరాజనిభుండు నాకుఁ గ
స్తూరిక యిచ్చె నాకు మధుసూదనుఁ డంబర మిచ్చె నాకు మం
దారము లిచ్చె నాకు జలజోదరుఁ డీపువ్వుటెత్తు నాకు శృం
గారరసేశుఁ డిచ్చె నని కౌతుకమందుదు రెల్లబాలలున్.

ధృష్టనాయకుని కుదాహరణము—

చ. చను నెడపిన్న దాన ననుఁ జాయలు వచ్చెద వేఁటసన్నమా
వనతరువల్లికాకుసుమవాసనగంధము కంటకాగ్రస-

జనితము లీక్షణంబులు ప్రచండపుటెండ చెమర్చుటల్ సతీ
ఘనముగ మోవి గందుట తగ న్స్వను శంఖరవం బొనర్పఁగాన్.

శఠనాయకుని కుదాహరణము:—

చ. చెలియ యిదేలొకో చెవియుఁ జెక్కు నెఱుఁగకయుండ నిన్ను నోఁ
పలికెన శౌరి యిట్లులనఁ బాడియె నొచ్చిన నోరఁబల్కెఁ డ
వ్విలసితమూర్తి నిన్ను నొకవేళ హితంబుగ నొయ్యఁబల్కుటల్
గలిగెనయేని వెల్లవిరిగాఁ గలహించిన నాఁడ శే యొరుల్.

క. పరనాయకులకు నుచిత, స్మరలీల విటుండు పీఠమర్దనుఁడును నా
గరకుండు విదూషకుండును, నరయఁగ విశ్వాసు లగుసహాయులు ధరణిన్.

ఉ. మంచితనంబున న్విభుఁడు మానుఁ నాయకునంతవాఁడె యొ
క్కించుకవెత్తి నాయకునకీనగుణంబులఁ బీఠమర్దుఁ డా
మించుగఁ గార్య మిప్పఁగలమిత్రుఁడు నాగరకుండు లీల న
వ్వించు విదూషకుండు గడువేడుక నాయకనాయికాదులన్.

క. నాయకులసలలీలావిధి, ప్రాయంబునఁ బరసహాయభంగులు వెల్లం
దెయలవ నాయికలను సహాయుల నటఁ దెలియవలయు నది యెట్లనినన్.

— నాయికాలక్షణము —

క. నాయిక స్వకీయ యనంగాఁ, బరకీయ యనంగ వెండి పణ్య యనంగాఁ
బరఁగుదురు మూఁడుతెఱఁగుల, పరసతియుఁ బరాంగనయును వారస్త్రీయున్.

చ. చెలిమికి దిక్కునైనసఖిఁ జూచి తనొంటిని నొకప్పుడేని తాఁ
దెలిసినదానిమాటలను బెన్మిటియిష్టముగాని యాత్రలోఁ
గలుగదు పక్షి. వెండి క్రియ మొందును జారిణి జారుఁడబ్బినన్,
మను పనమొప్ప మ్రొంగి పెదమోవిదుఁ బణ్య విటుండు వచ్చినన్.

స్వకీయ కుదాహరణము—

ఉ. నే నలపాడఁ జూచి పతి నుహేంద్రుఁడు సీమటుదల్ సుమీ నిరం
తరి పరిగ కట్టి పని గారవమొప్ప మదంబ పట్టిలే
లా సడిచెంద యంచు నను లాలనచేసిన భావమూర్తిలో
నా కతఁ పస్నిపానుపున కేగెడు వేళఁ దలంతునే సఖీ.

పరకీయ కుదాహరణము—

ఉ. అత్తయు నూరలేదు మగఁడా మఱిమందకుఁబోయి రాఁడు నే
నిత్తఱి నొంటి నుండు దని యేఁ జనుదెంచితిఁ గృష్ణరాయ నీ
చిత్తమెఱింగి మూలదెసఁ జీఁకటి దాఁచినదాన వెన్న గో
డొత్తు ననుండి యేల నను నూరకె చూచెదు తొంగిచూపులన్.

పణ్య కుదాహరణము—

ఉ. వేసరఁ డింక రాఁడొడఁగె వెన్నుఁడు నీవును నమ్మురారిపైఁ
జేసితి కూర్మి మాను మని చెప్పితిఁ జుల్లకుఁబోలె నెప్పుడున్
గాసి యొనర్చితే కుడువఁ గావిగొనం బడపెల్ల మాని నీ
వాసరసీరుహాక్షునకు నాలవుగా దొరకొంటె కూఁతురా.

క. మున్నొకని యధీనముగా, కున్న రమణి నొరులెఱుంగకుండ రమించున్
మిన్నక యెవ్వఁ డతని కా, కన్నియ పరకీయయట్లకా నెన్నఁబడున్.

ఉదాహరణము—

ఉ. కన్నియ నేను నన్నుఁ దమకంబున నేటికిఁ గొంగువట్టె దా
సన్నఘనక్షమాజముల చక్కిఁ జరించెద రల్లవారె మా
యన్నలు మానుమాను మని యల్లనఁ బల్కఁగ బుజ్జగించుచు
న్వెన్నుఁడు గోపకామిని నవీనసుఖాంబుధిఁ దేల్చె నేర్పునన్.

క. తొలితొలి ముగ్ధయనంగా, నలరిన మధ్యమయనంగ నటఁ బ్రౌఢయనం
జెలువగు యౌవనవయసునఁ, గలిగిన సంకేతనాయికలు మువ్వురొగిన్.

ముగ్ధ కుదాహరణము—

మ. హరిఁ జూచెం దరుణీలలామ నతవక్త్రాంభోజ మొప్ప న్సుధా
కరరేఖం బురణించుఫాలమున రంగద్భృంగసంఘాకృతిం
గురులాడం గ్రముకంబుల న్నిగుల వక్షోజాతముల్ ప్రేడయం
బెరలోనిల్చు సువర్ణపుం బ్రతిమభాతి న్స్వస్వభావంబునన్.

మధ్య కుదాహరణము—

మ. నడపొప్పా స్మరిపంబుతో నయనకోణంబు ల్మెఱుఁగెక్కఁగా
నొడువు ల్దేనెల నీనఁగా నులియఁ గౌనుండీఁగె చన్దోయి మా
రెడుపండ్లం దెగడంగ నంగన మురారిం జూచెఁ బ్రేమంబు గ
ప్పెడు సిగ్గు న్మఱి సిగ్గుఁ గప్పెడు మనఃప్రేమంబు సంధిల్లఁగాన్.

ప్రగల్భ కుదాహరణము —

చ. పాదుపై వృత్తనితంబ మొప్పఁగఁ గుచంబుల్ క్రొవ్వి యొండొంటితోఁ
గదియం గుంకుమపంకరేఖ నొసలం గన్పట్టఁ బ్రద్యుమ్ను ను
న్మదభద్రేభముభంగి బింకమునఁ దన్మందస్మితాలోకనం
బొదవం గృష్ణునిఁజూచె నిందుముఖి ప్రేమోత్సాహ ముప్పొంగఁగన్.

ప్రౌఢ కుదాహరణము—

మ. ధరనప్రస్తనభారము న్విమలసక్తస్ఫూర్తియున్ రంజితా
ధరబింబంబును భ్రూలతానటన సౌందర్యంబు నుత్సంగగా
ఢరతాసక్తియు నూర్ధ్వసంగమనిరూఢత్వంబునుం గల్గు నం
బుజహామోదిని చూచెఁ గృష్ణునసితాంభోభృత్సమశ్యామునిన్.

లోల కుదాహరణము—

మ. అలఘుశ్రోణియు లంబమానపృథుఘోరాకారము న్నాభిదే
శలుఠద్దీర్ఘకుచంబులున్ ఘటసదృక్స్థూలతుందంబు నై
పలుమారు న్నిడుఁదీఁగెనవ్వు నగుచుం బాహాగ్రముల్సాఁచి చి
ట్టలు వెట్టు న్విటుమోముపై జరఠ కష్టం బిట్టిది స్వైరయే.

సీ. బాల్యమునుయౌవనంబునుప్రౌఢతయును, లోలభావంబుగలపద్మలోచనలకు
డెందమునయందు నింపు పుట్టింపఁజాలు,నట్టివశ్యావిధానంబు లెట్టివనిన.

క. బాలకీ మరగించుట తాం,బూలంబుల సురభిగంధపుష్పంబులఁ జి
త్రాలోకనభాషణముల, శాలీమృదులాన్నపాన సన్మానములన్.

ఉదాహరణము—

ఉ. కలశముఁ బూన్చి శైత్యములఁ గమ్మనిపూవుల దోఁపుఁ గొప్పునన్
ఫలరసభక్ష్యభోజ్యములఁ బానములం బరితృప్తిచేయుఁ ద
ప్పులమిషఁ జెక్కుటద్దముల మోపు ముఖాబ్జము కామతంత్రముల్
తెలుపుఁ జూపుఁ బాయవశమే హరి నాయబలాలలామకున్.

క. పాకెంబుల నానాలం,కారంబుల విశేషసురతకౌశలముల ర
మ్యాలాపముల నిం,పారిన జవ్వనపుటింతి యలరుం బతికిన్.

ఉదాహరణము—

ఉ. హారము లున్నతస్తనములం దొడఁగూర్చు రచించుఁ బెక్కులం
కారము లంగకంబులఁ దగి న్వనలీలల నింపొసర్చు వీ

నారుచిఁ జూపు నూత్నరతినైపుణభేదములం బెనంగు నీ
శౌరి లతాంగి యౌవనము సర్వము నీవిభుచేతఁ జిక్కదే.

క. మక్కువ లొదవెడిపలుకులఁ, దక్కరియలుకలను బహువిడంబములఁ బొ
వొక్కినసురతప్రచురతఁ, జిక్కఁజూవిమ ప్రౌఢయైన చెలువయుఁ బలికెన్.

ఉదాహరణము—

ఉ. మక్కువలూరఁ దేనెలగు మాటలు పల్కు సహార్దిశంబు నో
క్కొక్కనెపంబుమై నలిగి యుల్లలికింప దమకంబు తప్పయు
న్నిక్కిలిసేయు నొంతొరుల మెచ్చని గాఢరతప్రవీణత
ల్తక్కకచూపు శౌరి మిగులంగలదే మహినెట్టి ప్రౌఢయున్.

క. ప్రియములు పలికిపఁ జాలును, నయమున నొక్కింత చూదినంజాలును స
న్నయ చాలుఁ గరాంబుజముల, నయమున మిన్నంద ప్రౌఢరతిసౌఖ్యమునన్.

ఉదాహరణము—

చ. కనుఁగొనినప్పు నాదరము గన్గినయట్టుల యంతికస్థలం
బున వసియింప నామకరపుష్కరసంజ్ఞయొనర్చ మిన్నకై
నను దలపెట్టు హాస్యవచనంబులు యాదవరాజుపాలి కే
మని చను లోల ప్రీతియగునా కడిపోయినపుష్ప మెయ్యెడన్.

సీ. ఇంక శృంగారనాయికలునా నెనమండ్రు తెలియవలుగలరు స్వాధీనపతిక
వాసకసజ్జికాహ్వయ విరహోత్కంఠితాఖ్యాన విప్రలబ్ధాభిధాన
ఖండితోచితనామ కలహాంతరిత ప్రోషితప్రియ యభిసారికాప్రసిద్ధ
వీరు మన్ననని దిగ్విజయులంగలు వీరలకు నాయకానుకూలంబునందు
వాసె మాత్రి బోటి దాదికాఁతును పాదు, గెంటివనిత యొజ్జమేలి యొక్క
ముద్ర దాల్చియున్నముద్దియ శిల్పిని, స్వవశ తత్సహాయ లవనియందు.

క. పతిచే నెప్పుడు నుపలాలితయగు స్వాధీనపతిక; లెస్సగ సదన
స్వతనువు లలంకరించును, క్షితి వాసకసజ్జికాఖ్య చెలువునిరాకన్.

స్వాధీనపతిక—

క. మురహరునియురఃస్థలి సుస్థిరమై యభ్భ్రమసముల్లసితదరహసిత
స్ఫురితవచనామృతాదులఁ, బొరయుము సుఖయించుచుండ్రుఁ బొల్పరె వనితల్.

వాసకసజ్జిక—

క. హరిరాకకు నిచ్చలు మం,దిర మొప్ప నలంకరించు దేహమునం గ
స్తురి సురతరుకుసుమంబులు, సిరసునఁ దగ సత్యభామ చెలువగుచుండున్.

క. విరహోత్కంఠిత యనునది, పతితడవు సైఁపలేక వగనొందు; నధీ
శ్వరుఁ డిక్కకు రాకుండిన, భరపడునది విప్రలంభ భావజుచేతన్.

విరహోత్కంఠిత—

క. మంద కకుదూర మాగో,విందుఁడు రాఁడేల యనుచు విరహాతురతం
బొంది యొకగోపకామిని, చందురుఁ గ్రోసించుఁ బ్రాణసఖులం దలఁచున్.

విప్రలబ్ధ—

క. సంకేతస్థలమునకుం, బంకజదృశుఁ డేలరాఁడు భయభీతుల నే
వంకఁ గరుణింపఁబోయెనొ, యింకేమన నన్నుఁదలఁపఁడే మదనార్తన్.

క. ఇతర దెస రాత్రి రతిచి,హ్నితుఁడగుపతి జేపుగని సహింపనియది ఖం
డితయగుఁ; గలహాంతరి తన,పతి నవమానించి పిదపఁ బరితప్త యగున్.

ఖండిత—

క. మనసిజశరహతముగు నా,మనసది నీకెఱుఁగరాదు మాధవ యీ రే
వను సోఁకిన మననాయుధ,తనుప్రాణముల నిపుడె చూపెఁ దాపముచాలన్.

కలహాంతరిత—

క. కోపించి జనార్దను నే,లాపక్రితి నపుడు వీనులకు నహితముగా
నోపఁడఁతి యిపుడు మదనుని, కోపము సైరింప నాకు గోచర మగునే.

క. ఒకదేశమునకుఁ దననా,యకుఁ డేగినఁ జిన్నవోవునది ప్రోషితభ
ర్తృక; నిలుపోపక ప్రియునొ,ద్దకుఁ జను నభిసారికాభిధాన తలంపన్.

ప్రోషితభర్తృక—

క. మధురకు నేగెం జెలియా, మధుమర్దనుఁ డింక నేఁడు మగుడుట యెపుడో
మధుమాసకీరకోకిల, మధుకరతతు లేపురేఁగి మదనుని గూడెన్.

అభిసారిక—

క. అందెలు దొడిగితి నీవు ము,కుందునియున్నెడకు నరుగఁగోరి లతాంగీ
పొం చెఱుఁగవేకదా నీ,కుం దెరువున నివియ తోడికొండీలుసుమీ,

స్వాధీనపతిక కుదాహరణము—

చ. అలయక తీర్చుఁ గుంతలము లందముగాఁ దిలకంబు దీర్చుఁ బు
వ్వులు తుఱుముప్పఁ బెట్టుఁ దొడవు ల్దొడుగు న్నకలాంగకంబుల
న్వలు వమరంగఁ గట్టు శుకవాణికి వేణుధరుండు కూర్మి ని
చ్చలుఁ జెలియా యిటేని దొలిజన్మమునం దిది యేమి నోఁచెనో.

వాసకసజ్జిక కుదాహరణము—

చ. సుదతి నిజాస్యదీధితులు సోఁకి కరంగువిహారగేహముల్
పొదలుశరీరవాసనలఁ బొంపిరివోఁవఁగఁ జేసె పానుపు
న్మృదువుగఁ జేసి క్రొవ్విరుల మేను నవీనవికాసలక్ష్మికా
స్పదముగఁ జేసె నీదగుప్రసన్నసమాగతిఁ గోరి యచ్యుతా.

విరహోత్కంఠిత కుదాహరణము—

ఉ. కోమలి కృష్ణుఁ డేమిటి కొకో తడవుండె నతండు సత్కళా
ధాముఁడు కావ్యగీతరసతత్పరుఁడై యట నిల్వఁబోలు నేఁ
డే మియు లేదు నిన్నచటి కేమని పంపుదు వేఁడికొందు నా
కామునిఁ గన్నవాఁ డతఁడు గాన రయంబున వచ్చు వానిచేన్.

విప్రలబ్ధ కుదాహరణము—

ఉ. వ్రేతలఁ జిక్కులంబఱుపు వెడ్డరికాఁ డిదె ప్రొద్దుపోయె సం
కేతనివాస మశ్రుల నొగిం దడుపంబడియెన్ దురాశ లే
లే తనలాగు గంటిమిగదే పద క్రమ్మఱఁ బోద మంచు న
బ్జాతదళాక్షి యారెలుఁగుపాటునఁ దూలుచుఁ జెప్పెఁ బోటితోన్.

ఖండిత కుదాహరణము—

చ. కొమరుఁడ రాత్రి యెక్కడనొకో విహరించితి నీకు నాకుఁ బ్రా
ణము లరయంగ నేకమని నన్నుఁ బ్రియంబున నీవు పల్కువా
క్యము నిజమయ్యె నీయొడలి యంగభవక్షతము ల్మదీయచి
త్తము నొగిలించె నంచు వనితామణి పల్కె నిశాటభంజనున్.

కలహాంతరిత కుదాహరణము—

ఉ. ఇచ్చు సురద్రుమంబు క్రియ నేమని చెప్పినఁ గ్రోపుసేయఁ డే
యొచ్చెము లేదు శౌరిదెస నూరక నీవిట నెగ్గులాడి యీ

యచ్చనఁ గాముబారిఁ బడి తాహృదయంబు సహింప నేమిటం
గ్రచ్చొరసించు వానికని మిన్నక చింతిలు నింతి నెవ్వగన్.

ప్రోషితభర్తృక కుదాహరణము—

ఉ. మన్ననపాత్రుఁ డైన యభిమన్యునిపెండ్లికి నేఁగి యేలొకో
వెన్నుఁడు తడ్డయుం దడసె వేమఱు నవ్విభురాక గోరి నా
కన్నులు వెన్నెనంబుఁ దమకంబున నాదెసయంద యుండు నిం
కెన్నఁడు వచ్చునో యని మృగేక్షణ వెగ్గలుఁ గాముచేతలన్.

అభిసారిక కుదాహరణము—

ఉ. ఈలలి తేఁకుకోచులకు నీకుఁగఁ బూనితి మల్లెదండలు
చేలుగ వెల్లపుట్టమును నిర్మలహారక్రిక భూషణంబులుం
జాలవె నీరజోదరుని సన్నిధికిం జన నంచె లీల కొం
కీలు పవస్థలైనఁ దరుణీమణి కార్యము దప్పకుండునే.

వ. తత్సఖిజనంబులగుణవిశేషంబు లెట్టి వనిన—

క. హాస్యోక్తులు పలుకును సంచారిక హితవృత్తిఁ బలుకుఁ జతురిక మధుర
శ్లేషోక్తులు కనఁ బలుకును, సారిక మఱి దూతి పల్కు సంధానోక్తుల్.

వ. మఱి ధీరాధీరనాయికల తెఱం గెట్టి దనిన—

క. తలఁకక ధైర్యము మనమునఁ, గలిగినయది ధీరనాయికానామయగున్
దెలియను ధైర్యముచాలని, నలినవిలోచన యధీరనామక యయ్యెన్.

ధీరకుదాహరణము—

క. అలిగినఁ దీర్చక నే మా, ఱలిగి మనం బరయ ముకుళితాక్షుఁడ నైన
న్గలఁతుక తమకము వారియు, నెలయఁగ నిద్రించు భావ మే మని చెప్పన్.

అధీర కుదాహరణము—

క. అలిగిన కోమలిఁ దీర్చక, తలఁపరయం గపటనిద్ర దాల్చిన మదిలో
నలుకోపక చో ట్టిచ్చెని, వలిపిలుఁదున గొట్టి చనుఁగవం బ్రియునదిమెన్.

గీ. ప్రియుని నోటలేకి పెట్టి భర్త్సించును, నంతఁ బోక కలఁచు నాగ్రహమునఁ
బొసఁగ మఱియుఁ బెరిఁగు పంకజదళనేత్రి, యవ్విధంబు దగ నుదాహరింతు

ధీరాధీర కుదాహరణము—

ఉ. మాటలవే? బోటులసమక్షమునం బ్రియు బాహువల్లికల్
గోటగొనంగ బట్టి ప్రియ కేళిగృహంబున కీడ్చి బాష్పముల్

పైపయిఁ గ్రమ్మఁ దొట్రుపడుపల్కులఁ దప్పులు దెల్పి చెప్పి తి
న్నేపని కైన నోరి నిను నింక సహింపను నొవ్వ వ్రేయుమా.

వ. మఱి యుత్తమమధ్యమాధమనాయికల తెఱం గెట్టి దనిన—

—। ఉత్తమనాయిక ।—

క. సముచితభాషణములఁ గో,పమురీతులఁ దత్ప్రసన్నభావంబుల ను
త్తమమధ్యమాధమాఖ్యము,లమరఁగఁ దెలియునది నాయికాంతర మెల్లన్.

క. తీవెసఁగఁ బ్రియము లాడును,గోపము వెలి దోఁపనీదు గొనకొని దయితుం
డేపాటి ప్రియముఁ జెప్ప ను,హోప ప్రశమ బుఁ బొందు నుత్తమసతి దాన్.

ఉత్తమనాయిక వచనము—

ఉ. వేయును నేల నాకు నరవిందవిలోచన నీదరస్మిత
శ్రీయును నీసుభాషితవిశేషము నీవిలసత్కటాక్షముల్
నీయసమానరూపమును నీమహనీయగుణంబు మున్న నో
నాయక యస్మదీయజననంబు ఫలంబులు గావె యిన్నియున్.

ఆనాయిక కోపము—

చ. పలుకులఁ జెయ్వులం గమనభంగులఁ జూపుల నేవికారముం
దలఁకొననీక పూర్వగతి దప్పక యున్నవధూటి నిమ్ములం
బిలిచి నిజాంకపీఠమునఁ బెట్టి ముఖాబ్జముచూడ బాష్పధా
రలు దెలిపె న్మనోగతనిరంతరకోపము పెన్మి శౌరికిన్.

ఆనాయిక ప్రసన్నత—

శా. ఏతప్పు న్మను సేయ నిందువదనా యింతేల కోపంబు న
న్నేతన్మాత్రునిగాఁ దలంచితఁట వే యేముట్టెద న్నీపదా
బ్జాతం బంచు నొకింత నమ్రుఁ డయినం బ్రాణేశ్వరి న్నేత్రసం
జాతాంభఃకుచకుంభసంఘటితభాస్వద్వక్షుఁ జేసె న్వెసన్.

—। మధ్యమనాయిక ।—

క. మునుకొని ప్రియమును నప్రియ
మును బెరయఁగఁ బల్కుఁ దెల్లముగఁ గోపము చూ
పును విభుని మ్రొక్కు గైకొని
యనుఁగై మఱి తేఱు మధ్యమాంగన ప్రీతిన్.

మధ్యమనాయిక వచనము—

ఉ. అక్కట నీకుఁ గూర్తు నని యందఱుఁ బల్కఁగ నంతవట్టు నే
నిక్కము చేయఁబూని యొకనిం గనువిచ్చియుఁ జూడ నిల్లు నా
మక్కువ నీవెఱింగియును మానవు నీవెడత్రోవ లింక నే
నెక్కడికైన నోరి నిను నైఁపఁగఁబోమి కడు నొవ్వఁ జేయుదుర్.

ఆనాయిక కోపము—

గీ. మోవి యదర బొమలు ముడివడ నెఱ్ఱని
కన్నులెసఁగ నొడలు గంపమొదవ
నంగములు చెమర్ప ననుచితోక్తులు వల్కఁ
జెలువఁ దేర్పు నెల్లు సేయుఁ బ్రియుఁడు.

ఆనాయిక ప్రసన్నత—

క. మ్రొక్కఁగవచ్చినఁ గాళ్లు, ద్రొక్కఁగ జాఁచికొని ప్రియునొసలుఁ మీఁగాళ్లుం
ద్రొక్కక కదిసిన మదిలో, మిక్కుట మగుకోపశిఖి శమించెం బ్రియకున్.

— అధమనాయిక —

క. పతిఁ గడవఁబలుకు నతఁ డవ, మతిచేసిన నలుక దక్కు మతి నూరక యా
నతుఁ డైనఁ దేఱ దలఁచు, పతుఁ డగుటయుఁ గ్రిందుపడు నధమకాంతధరన్.

అధమనాయిక వచనము—

క. ఏమ ప్రియముఁ జెప్పినఁ దై, కోనేరవు కూళవిద్య కుదుర్తె ప్రేవుల్
ప్రాణముగఁ ద్రిప్పి నవ్వెదు, నానాస్త్రినిచేత ననుచు సుదతి యదల్చెన్.

ఆనాయిక కోపము—

క. పోనని పోకుం గనుఁగొన, నే నని కనుఁగొందుఁ గోప మెత్తినఁ దగునిం
కేనతని నొల్లఁబొమ్మని, పూనియ పైఁబడుదుఁ గూర్మి బుద్ధిఁకఁ దెలియా.

ఆనాయిక ప్రసన్నత—

గీ. కాంతుఁ డలుక దీర్పఁ గాళ్లపై వ్రాలిన
గానివాని యనుచుఁ గాంత ద్రొబ్బఁ
వాఁడు [illegible] పోవ వడిఁ బాఱి పట్టు గా
కున్నఁ [illegible] కొఱగు వనిత.

చాతుర్వర్ణ్యగృహిణులు.

క. చాతుర్వర్ణ్యోదితగృహి, ణీతిలకంబులకుఁ గలుగు నేరుపులును ద
జ్జాతివిశేషగుణంబులు, నాతతముగఁ దెలియవలయు నవి యెట్లనినన్.

క. గరగరికయు గాంభీర్యము, సరసోక్తులు గలుగుఁ గాని సద్ద్విజసతికిన్
సురతకళానిపుణత్వము, దొరకొన దెప్పుడును సిగ్గు దొడవై యునికిన్.

క. బింకము చెలువును ధృతియుఁ గ,డంకయు మచ్చరము గలిగి డాసినచో మీ
నాంకునిదేవికి నెనయై, కొంకక విభుఁ గవయు రాచకోమలి గరిమన్.

క బుడిబుడిమాటలతఱుచు, న్వాడబుద్ధులు మలినమైన వేషముఁ గడుఁ జొ
ప్పడియుండుఁ గాని కోమటి, పడఁతికి నేరుపులు లేవు పతిఁ గవయు నెడన్.

క. కమ్మలుఁ గడియము గాజులు, నమ్మదుఁగులుఁ జుక్కబొట్టు నమరఁగ రతితం
త్రమ్ములఁ బస గలిగి ప్రమో, దమ్ము పతికిఁ జేయు శూద్రతరుణి ధరిత్రిన్.

మన్మథమాహాత్మ్యము.

సీ. శృంగారరాజ్యాభిషిక్తుఁ డుద్యత్కళాచతురుండు మన్మథచక్రవర్తి
యతనిపట్టపుదేవి రతిదేవి పువ్వులరథము వాహనము సారథివసంతుఁ
డాయుధ మిక్షుశరాసన మమ్ములు కమ్మక్రొవ్విరులు టెక్కెమ్ముమీను
కలకంఠ శుకశారికామధువ్రతములు సేనలు దళవాయి సీతకరుఁడు
కృతకపర్వతారామ దీర్ఘికలయందు, విడిసి మలయసమీరుండు వేగుఁజూడ
నాకవిభునైనఁ గైలాసనాథునైనఁ, జెలఁగి సాధించు మర్త్యులఁ జెప్పనేల.

క. చూతమశోకంబును జల, జాతము నీలోత్పలము నెసఁగువిరవాదిం
జేతోజాతునిబాణము, లాతఁడు సాధించు వీన నఖిలజగంబుల్.

క. కన్ను లశోకమునకు గుఱి, చన్నులు చూతమున కరుణసరసిజమునకుం
జెన్నుగ నురమది దిరిసెము, నున్నతమస్తకము యోని యుత్పలమునకున్.

క. కూడుడిగించునశోకము, వాడించును మల్లెవిరి వివర్ణతఁ జేయుం
జూడఁగఁ జూతము తలఁపులు, జోడించును దమ్మి చంపిమూపుంగలువల్.

క. వినుతవచనరచనంబుల, ఘనతరముగ నిట్లు నాయకప్రకరణమిం
పున వివిధనాయికావ,ర్ణనసహితంబగుచు నూతనస్థితిఁ దనరెన్.

శా. జానొంద న్శకవర్షముల్ ఋతుశరజ్వాలేందులై యొప్పన
య్యానందాబ్దమునందు మాఘమునఁ గృష్ణైకాదశీభౌమయు

క్తానామామృతవేళ నీకృతి యనంతార్యుండు సమ్యగ్రస
శ్రీనిండఁ ధ్రువపట్టణాధిపున కిచ్చె న్భక్తిపూర్వంబుగన్.

క. తలఁచిన తలఁపు ఫలించును, జెలు లగుదురు శత్రులైన శ్రీసొదఁగూడుం
గలికాలదురితములు దుష్ప్రలఁ దూలును ధ్రువపురీశు భాసురకరుణన్.

గద్యము—ఇది శ్రీవాణీవరప్రసాదలబ్ధవాగ్వైభవ తిక్కనామాత్యసంభవ సుకవిజనవిధేయ అనంతనామధేయ ప్రణీతంబైన రసాభరణంబునందు సాధారణ నాయకచతుష్టయంబుల తెఱంగును జతుర్విధనాయికా విశేషంబును దత్సఖసఖీభేదంబులును నాయికాప్రకరణంబు నన్నది సర్వంబును జతుర్థాశ్వాసము.
